జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

రంగారెడ్డి ఆదివారం 19 జనవరి 2025 సంపుటి : 17 సంచిక : 292 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం ఎన్టీఆర్



- ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం
- తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్
- ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్

**మైదుకూరు/హైదరాబాద్ /అమరావతి**

నటుడిగా, ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామరావు 29వ వర్ధంతి కార్యక్రమాలను ఇటు ఏపీ అటు తెలంగాణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, అభిమానులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. అనుక్షణం తెలుగువారి - మిగతా3లో



## పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది

- ఉగ్రవాదాన్ని పెంచి పోషించడం పాకిస్థాన్ పాలిట శాపమైంది
- ఉగ్రవాదం క్రమంగా పాక్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోందన్న జైశంకర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచి వేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయని వెల్లడి
- ప్రపంచవేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామి అన్న జైశంకర్



## టార్గెట్ పవనేనా..

- జనసేన కార్యాలయంపై డ్రోన్ హల్‌చల్..
- మంగళగిరిలో పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంపై డ్రోన్ కలకలం
- ఈ మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ఎగిరిన డ్రోన్
- వెంటనే అప్రమత్తమైన పవన్ క్యాంపు కార్యాలయ వర్గాలు
- డీజీపీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సమాచారం అందించిన వైనం

**అమరావతి**

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగరడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇవాళ (శనివారం) మధ్యాహ్నం 1:30 నుంచి 1:50 గంటల వరకూ దాదాపు 20 నిమిషాలపాటు డ్రోన్ ఎగిరినట్లు జనసేన నేతలు గుర్తించారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి పార్టీ నేతలు తెలియజేశారు. దీంతో భద్రతాపరమైన కారణాల దృష్ట్యా డీజీపీ కార్యాలయానికి డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది - మిగతా3లో


## పవన్ కల్యాణ్‌కు కాంపిటీషన్ ఇచ్చేందుకేనా?

- నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని డిమాండ్..
- సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నంబర్ టూ పొజిషన్‌లో ఉన్నారు
- అధికారికంగా ఎక్కడికి వెళ్లినా పవన్ కల్యాణ్‌కే ప్రాధాన్యత దక్కుతున్నది.
- అది కాకుండా తన తర్వాత తన కొడుకునే నంబర్ టూ పొజిషన్‌లో చూడాలని చంద్రబాబు కూడా అనుకుంటున్నట్లు సమాచారం



**గుంటూరు జిల్లా**

ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు ఓ కొత్త డిమాండ్ హాట్ టాపిక్‌గా మారింది. ఏపీ సీఎం చంద్రబాబు తనయుడు, మంత్రి నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని తెలుగు తమ్ముళ్ల నుంచి కొద్దిరోజులుగా పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తుంది. - మిగతా3లో




### వినీలాకాశంలో ఆవిష్కృతమవనున్న

## అద్భుత దృశ్యం!

- ఈ నెల 22 నుంచి ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు!
- గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి
- ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు
- వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి

# పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలి



- 'స్వచ్ఛత దివస్' కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం
- పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన
- చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదు
- చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని
- స్వచ్ఛ దివస్‌లో పవన్ కల్యాణ్ కీలక నిర్ణయాలు

**గుంటూరు జిల్లా**

'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ - మిగతా3లో



## కేజ్రీవాల్‌పై దాడి భగ్గుమన్న ఆప్


- బీజేపీ–ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం
- ఎన్నికల ప్రచార సమయంలో రాళ్ల దాడి
- ఓటమి భయంతో బీజేపీ తమ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్న ఆమ్ ఆద్మీ
- కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందన్న బీజేపీ

## ఉల్లి ధరలకు రెక్కలు

- కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి..
- నిన్న, మొన్నటి దాకా రూ.70 ఉన్న కేజీ ధర కిలో రూ.100



# వినీలాకాశంలో ఆవిష్కృతమవనున్న అద్భుత దృశ్యం!




ఈ నెల 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యురీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి. ఈ అరుదైన దృశ్యాన్ని అమెరికా, మెక్సికో, కెనడా, భారత్‌లో చూసేందుకు అవకాశం ఉంది. జనవరి 22 నుంచి 31 వరకు మాత్రమే స్పష్టంగా కనిపిస్తాయి. ఆయా గ్రహాలను చూసేందుకు వీలైనంత వరకు ఎక్కువగా చీకటిగా ఉండే ప్రాంతాలకు వెళ్లడం మంచిది. ఎందుకంటే లైట్ల వెలుతురులో అంత స్పష్టంగా కనిపించకపోవచ్చు. అందుబాటులో టెలిస్కోప్ ఉంటే గ్రహాలను మరింత స్పష్టంగా తిలకించేందుకు అవకాశం ఉంటుంది. మరి మీరు కూడా ఈ ఖగోళ వింతను చూడడం మరిచిపోవద్దు.

# రెడీ అవుతున్న ఇస్రో బాహుబలి



**బెంగళూరు :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తక్కువ కాలంలో అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగాలను సక్సెస్ చేసి అగ్రదేశాల సరసన నిలబడగలిగింది. ఒకప్పుడు స్పేస్ లో అద్భుతాలు చేయడం అంటే రెండు మూడు దేశాలకు మాత్రమే పరిమితం. అమెరికా, రష్యా, చైనా లాంటి దేశాలకు మాత్రమే సాధ్యమైన అనేక ప్రయోగాలను ఇప్పుడు ఇస్రో చేసి చూపిస్తోంది. నాలుగు దశాబ్దాల క్రితం అంతరిక్ష ప్రయోగాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన భారత్‌ను చూసి చాలా దేశాలు అవహేళన చేశాయి. అలాంటి దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా కీలకమైన ప్రయోగాలను సొంతంగా భారత్ సక్సెస్ చేసి ప్రపంచానికి చాటింది. మ్యాన్ మిషన్ కు సిద్ధమైన ఇస్రో అందుకోసం సొంతంగా భారీ లంచ్ ప్యాడ్ ను సిద్ధం చేస్తోంది. బాహుబలి లాంచ్ ప్యాడ్‌ను ఇస్రో కొత్తగా నిర్మిస్తుంది. ఈ లంచ్ ప్యాడ్ గురించి ఇటీవల పలు ఆసక్తికర వివరాలను వెల్లడించింది.కేంద్రం ఇందుకోసం ఇప్పటికే నిధులను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. రూ.3,985 కోట్లను మూడో లాంచ్ ప్యాడ్ కోసం ఆమోదం తెలిపింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఇప్పటికే రెండు లాంచ్ ప్యాడ్లు అందుబాటులో ఉన్నాయి. మొదటి లాంచ్ ప్యాడ్ 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేయగా రెండో లాంచ్ ప్యాడ్ 20 ఏళ్ల క్రితం నిర్మించింది ఇస్రో. అయితే భారత్ భవిష్యత్తులో చేపట్టనున్న కీలక ప్రయోగాలకు ఇప్పుడు ఉన్న లాంచ్ ప్యాడ్‌లకు మించిన కెపాసిటీతో కూడిన లాంచ్ ప్యాడ్ అవసరం ఉంది. ప్రస్తుతం ఇస్రో ప్రయోగిస్తున్న రాకెట్ల ద్వారా రెండు నుంచి నాలుగు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి పంపగలిగే సామర్థ్యం ఉంది. ఇస్రో త్వరలో చేపట్టనున్న మ్యాన్ మిషన్ గగన్యాన్ ప్రాజెక్టు కోసం భారీ రాకెట్ ద్వారా వ్యోమ నౌకలను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అందుకోసం అత్యంత బరువైన మాడ్యూల్ ను అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుంది. అలాగే 235 కి భారత్ అంతరిక్షంలో సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు కూడా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2040లో చంద్రుడిపై భారత్ చెందిన వ్యోమగాములు అడుగు పెట్టాలని లక్ష్యంగా ఉంది. అలాంటప్పుడు రాకెట్ బరువు కాకుండా రాకెట్ ద్వారా తీసుకెళ్లే మాడ్యూల్ దాదాపు 70 నుంచి 75 టన్నుల బరువు ఉన్న పేలోడ్ని సైతం అంతరిక్షంలోకి పంపే సామర్థ్యం గల రాకెట్లను తయారు చేయాల్సి ఉంటుంది.ఇలాంటి న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ ఇస్రో రూపొందించాలన్నీ, ఇతర రాకెట్లను ప్రయోగించాలన్నా భారీగా లాంచ్ ప్యాడ్ సామర్థ్యం కూడా పెంచాల్సి ఉంటుంది. అలాగే అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి భూమి మీదకు వచ్చే స్పేస్ షటిల్ ల్యాండ్ అయ్యేందుకు ఒక రన్ వే కూడా అవసరం. ఆ రన్ వే కూడా నిర్మించేందుకు ఇస్రో ప్లాన్ చేసుకుంటుంది. తాజాగా నిర్మించనున్న మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే తక్కువ సమయంలో ఎక్కువ ప్రయోగాలు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఒక్కో రాకెట్ తయారీ పూర్తయిన తర్వాత లాంచ్ ప్యాడ్ తీసుకువెళ్లి ప్రయోగం పూర్తి చేసేందుకు వారం నుంచి పది రోజులు సమయం పడుతుంది. ప్రస్తుతం రెండు లాంచ్ ప్యాడ్లు మాత్రమే ఉండగా మూడో లాంచ్ ప్యాడ్ అందుబాటులోకి వస్తే ప్రయోగాల సంఖ్య మరింత పెంచే అవకాశం ఉంటుంది. ఇస్రో ఇప్పటివరకు రూపొందించిన పీఎస్ఎల్వీ , జీఎస్ఎల్వి, మార్క్ 3 తరహా వాహక నౌకలు ఉండగా ఇటీవల ఎస్ఎస్ఎల్వి పేరుతో చిన్న తరహా రాకెట్లను రూపొందించి ప్రయోగం చేసింది. ఈ తరహా రాకెట్ల ప్రయోగం కోసం ప్రత్యేకంగా తమిళనాడులోని కులశేఖర పట్టణంలో లాంచ్ ప్యాడ్ ను ఏర్పాటు చేస్తోంది. అంటే ఇస్రో చేపట్టే రాకెట్ ప్రయోగాల కోసం మొత్తం నాలుగు లాంచ్ ప్యాడ్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఏడాదికి 10 నుంచి 15 వరకు మాత్రమే ఉన్న ఇస్రో చేపట్టే ప్రయోగాల భవిష్యత్తులో 100కు మించి ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి

# కేజ్రీవాల్‌పై దాడి, భగ్గుమన్న ఆప్



**న్యూఢిల్లీ:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి జరిగింది. ఆయన ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన కారుపై రాళ్లను విసిరారు. రాళ్ల దాడిపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. 'ఆమ్ ఆద్మీ పార్టీ' జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఇటుకలు, రాళ్లతో దాడి జరిగింది. శనివారంనాడు న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేపీ 'గూండాలే' ఈ దాడికి పాల్పడినట్టు ఆప్ ఒక ట్వీట్‌లో ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేసింది. "ఓటమి భయంతో బీజేపీ అరవింద్ కేజ్రీవాల్‌పై దాడికి గూండాలను ఉసిగొల్పింది. ఎన్నికల ప్రచారంలో ఉండగా కేజ్రీవాల్‌ను గాయపరిచి ప్రచారం నుంచి దూరంగా ఉండేలా చేసేందుకు బీజేపీ అభ్యర్థి పర్వేష్ గూండాలు ఇటుకలు, రాళ్లు ఆయనపై విసిరారు. బీజేపీ పిరికిపంద దాడులకు కేజ్రీవాల్ భయపడే ప్రసక్తేలేదు. ఢిల్లీ ప్రజలు మీకు (బీజేపీ) గట్టి గుణపాఠం చెబుతారు" అని ఆ పోస్ట్‌లో ఆప్ పేర్కొంది. బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ వేదికగా విమర్శించింది. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఆ పార్టీ ఆందోళనకు గురవుతోందన్నారు. అందుకే కేజ్రీవాల్ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించింది. కేజ్రీవాల్ ప్రచారం చేస్తుండగా బీజేపీకి చెందిన కొందరు కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారని వెల్లడించింది. ఇలాంటి చర్యలకు ఆమ్ ఆద్మీ పార్టీ భయపడదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ఇందుకు సంబంధించి రాళ్ల దాడి వీడియోను ఆమ్ ఆద్మీ పార్టీ పోస్ట్ చేసింది.

### పర్వేష్ వర్మ కౌంటర్

'ఆప్' చేసిన ఆరోపణలను పర్వేష్ వర్మ తిప్పికొట్టారు. అరవింద్ కేజ్రీవాల్ వాహనం ఇద్దరు యువకులను ఢీకొట్టిందని ఆయన తెలిపారు. కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు వచ్చినప్పుడు కారుతో ఆ యువకులను ఢీకొట్టారని, ఆ ఇద్దర్నీ లేడీ హార్డింగ్ ఆసుపత్రికి తరలించారని చెప్పారు. ఓటమి తప్పదని గ్రహించిన కేజ్రీవాల్ ప్రజల ప్రాణాలను కూడా లెక్కచేడయం లేదని ఆరోపించారు. గాయపడిన యువకులను పరామర్శించేందుకు ఆసుత్రికి వెళ్తున్నట్టు పర్వేష్ వర్మ ఒక 'ట్వీట్' లో తెలిపారు.

## ఉల్లి ధరలకు రెక్కలు..



హొసూరు(బెంగళూరు): ఉల్లి ధరలు పరుగులు పెడుతున్నాయి. స్థానికంగా పండించే చిన్న రకం ఉల్లి ధర అమాంతం పెరిగింది. నిన్న, మొన్నటి దాకా రూ.70 ఉన్న కేజీ ధర కిలో రూ.100 పలికింది. కృష్ణగిరి జిల్లాతోపాటు పొరుగున సరిహద్దు ప్రాంతాల్లో ఉల్లి సాగు తగ్గడం కూడా కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు. హొసూరు పరిసర ప్రాంతాల్లో విస్తారంగా చిన్న ఉల్లిపాయ సాగు చేస్తుంటారు. అదేవిధంగా రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న అత్తిబెలె, ఆనేకల్ ప్రాంతాల్లో కూడా సాగు చేస్తుంటారు. ఇక్కడి పంటలు స్థానికంతోపాటు విదేశీ మార్కెట్‌లకు కూడా ఎగుమతి అవుతుంటాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో దిగుబడి తగ్గడంతో సరిహద్దుల్లో పండించిన చిన్న ఉల్లిపాయలకు డిమాండ్ పెరిగింది

## 'నన్ను తప్పుగా ఇరికించారు, ఐపీఎస్ ప్రమేయం ఉంది'.. కోర్టుకు చెప్పిన సంజయ్ రాయ్



**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో తనను తప్పుగా ఇరికించారని నిందితుడు సంజయ్ రాయ్ కోర్టుకు తెలిపాడు. ఈ నేరం తాను చేయలేదని చెప్పాడు. ఈ నేరానికి పాల్పడిన వారిలో ఒక పోలీస్ అధికారి కూడా ఉన్నట్లు కోర్టుకు వెల్లడించాడు. శనివారం సీల్దాలోని సీబీఐ కోర్టు ఈ కేసుపై తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. కాగా, తాను ఈ నేరానికి పాల్పడలేదని నిందితుడు సంజయ్ రాయ్ కోర్టుకు తెలిపాడు. నేరానికి పాల్పడిన వారిని విచారించలేదని ఆరోపించాడు. 'నన్ను తప్పుగా ఇరికించారు. నేను ఈ నేరం చేయలేదు. హత్యాచారం చేసిన వారిని వదిలివేస్తున్నారు. ఇందులో ఒక ఐపీఎస్ కూడా ఉన్నారు' అని కోర్టుకు చెప్పాడు. మరోవైపు సీసీటీవీ ఫుటేజ్, సీబీఐ సాక్ష్యాల ఆధారంగా ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా సీల్దా కోర్టు నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖరారు చేస్తామని ప్రకటించింది. అయితే ఆ రోజు కేసు విచారణ సందర్భంగా మాట్లాడేందుకు నిందితుడికి అనుమతిస్తామని న్యాయమూర్తి తెలిపారు. కాగా, సంజయ్ రాయ్‌పై నమోదైన కేసుల సెక్షన్లు, మోపిన అభియోగాలు, సీబీఐ వాదనల మేరకు దోషిగా తేలిన అతడికి సీబీఐ కోర్టు మరణ శిక్ష విధించే అవకాశమున్నట్లు తెలుస్తున్నది.

## ఆర్ఎస్ఎస్ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ రాహుల్‌గాంధీ



**పాట్నా :** దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన" సంవిధాన్ సురక్ష సమ్మేళన్ " కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. " బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్షం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. " అని రాహుల్ పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

## పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది



పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిందని, ఇప్పుడు అదే ఆ దేశం పాలిట శాపమైందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ అన్నారు. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశాన్ని కబళిస్తోందన్నారు. ముంబైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాదం క్రమంగా పాక్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోందన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచివేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నట్లు చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ విషయంలో వెనుక ఉండరాదన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానం అన్నారు.

# పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం ఎన్టీఆర్

-మొదటిపేజీ తరువాయి

ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు.

"సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని.. తొలిసారి రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది ఎన్టీఆర్. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన.. మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో.. భాగస్వామ్యం కల్పించిన సమతావాది. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం. తెలుగు జాతిని నెంబర్ వన్‌గా మారుస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు.

ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం...

"ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం. ఎన్టీఆర్ అంటే పేదవాడి గుండెల్లో తీపిజ్ఞాపకం. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకు.. తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్. పాలకులు కూడా సేవకులను చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాజకీయం అంటే పేదల జీవితాలు మార్చేదని చేసి చూపించారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ ఒక స్ఫూర్తి.. ఒక ఆదర్శం.. ఆయన జీవితం ఒక సందేశం. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం టీడీపీతోనే సాధ్యం.. చేసి చూపిస్తాం. ఆడబిడ్డలకు చట్టసభల్లో రిజర్వేషన్లు వచ్చాయంటే కారణం ఎన్టీఆరే" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్. ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నటుడు



ఎన్టీఆర్ అన్నారు. రాజకీయ రంగంలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఆయన సేవలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. దీని ద్వారా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలను ట్రస్టు పాటిస్తోంది. ఆయన వర్ధంతికి ఏటా లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నాం. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు.. మరొకరి జీవితంలో సంతోషాన్ని ఇస్తుంది. నాటి నుంచి నేటి వరకు ట్రస్టుకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద తన తల్లి భువనేశ్వరితో కలిసి ఏపీ మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఆశిస్తున్నాం. సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సష్టించి తెదేపాను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. తెదేపాలో కోటి మంది సభ్యత్వాలు తీసుకోవడం గర్వకారణమన్నారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని లోకేశ్ ఆకాంక్షించారు. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై చర్చిస్తున్నాం. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. తెలంగాణలో 1.60 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెదేపాపై తెలంగాణ ప్రజలకు ప్రేమ, ఆశ ఉంది" అని నారా లోకేశ్ తెలిపారు. ఎన్టీఆర్‌ది మరణం లేని వ్యక్తి ఎన్టీఆర్‌ది అని ఆయన కుమార్తె, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.

# పవన్ కల్యాణ్‌కు కాంపిటీషన్ ఇచ్చేందుకేనా?

-మొదటిపేజీ తరువాయి

ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరుకు చెందిన టీడీపీ కార్యకర్తలు కొంతకాలంగా ఈ డిమాండ్ వినిపిస్తుండగా.. తాజాగా వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి ఏకంగా తన కోరికను చంద్రబాబు ముందు ఉంచారు. నారా లోకేశ్‌ను ఉప ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

నిజానికి ఏపీ కేబినెట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నంబర్ టూ పొజిషన్‌లో ఉన్నారు. అధికారికంగా ఎక్కడికి వెళ్లినా పవన్ కల్యాణ్‌కే ప్రాధాన్యత దక్కుతున్నది. దీంతో పవన్ కల్యాణ్ కంటే ఒక మెట్టుపైనే ఉండాలని లోకేశ్ ఆరాటపడుతున్నట్లు తెలుస్తోంది. అది కాకుండా తన తర్వాత తన కొడుకునే నంబర్ టూ పొజిషన్‌లో చూడాలని చంద్రబాబు కూడా అనుకుంటున్నట్లు సమాచారం. కానీ పవన్ కల్యాణ్ మాత్రం కూటమి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. పేరుకు కూటమిలో ఉన్నప్పటికీ ఇండిపెండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. తప్పు చేసింది కూటమి నేతలైనా సరే నిలదీస్తున్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని.. రాష్ట్రంలో శాంతి భద్రతలు సరిగ్గా లేవని.. దీన్ని చక్కబెట్టేందుకు అవసరమైతే హోం శాఖను తానే తీసుకుంటానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇటీవల వైకుంఠ ద్వార దర్శనం టికెట్లకు సంబంధించిన క్యూలైన్లలో తొక్కిసలాట జరిగిన ఘటనలోనూ పవన్ కల్యాణ్ దూకుడుగా స్పందించారు. టీటీడీ ఈవో, చైర్మన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలా పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్న తీరు చంద్రబాబు, లోకేశ్ సహా తెలుగు తమ్ముళ్లకు మింగుపడటం లేదు. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇప్పటికే కీలకంగా మారిపోయారు. ఇప్పుడు చంద్రబాబు తర్వాత నంబర్ టూ ఎవరంటే పవన్ కల్యాణ్ పేరే వినిపిస్తుంది. పైగా క్షేత్రస్థాయిలో కూటమి నాయకులు లోకేశ్ కంటే కూడా ఎక్కువగా పవన్ కల్యాణ్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కేడర్ ఓ రేంజ్‌లో



బలపడిపోతుంది. ఇది లోకేశ్ రాజకీయ ఎదుగుదలతో పాటు టీడీపీపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చంద్రబాబుతో సహా తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అలా అని పవన్ కల్యాణ్‌ను హోదాను తగ్గించే పరిస్థితి లేదు. పవన్ కల్యాణ్‌పై ఎంత కోపం వచ్చినప్పటికీ పొత్తు కారణంగా వాళ్లు ఏమీ అనలేకపోతున్నారు. పైగా బీజేపీ , ప్రధాని మోదీతో చంద్రబాబు కంటే పవన్ కల్యాణ్‌కే ఎక్కువ సాన్నిహిత్యం ఉంది. దీంతో పవన్ కల్యాణ్‌ను డైరెక్ట్‌గా టచ్ చేసే పరిస్థితి లేదు. కాబట్టి పవన్ కల్యాణ్‌కు ధీటుగా లోకేశ్‌కు సమాన హోదా ఇస్తే బాగుంటుందని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వడం వల్ల పవన్ కల్యాణ్ క్రేజ్‌కు క్షేత్రస్థాయిలో కొంచెంలో కొంచెమైనా చెక్ పెట్టవచ్చని టీడీపీ నాయకులు భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వాస్తవానికి డిప్యూటీ సీఎం పదవి అనేది చట్టబద్ధం కాదు. ఒకరిద్దరికే పదవి ఇవ్వాలని కూడా లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ కేబినెట్‌లో ఐదుగురు మంత్రులకు డిప్యూటీ సీఎం హోదా ఇచ్చారు. అంతకుముందు చంద్రబాబు హయాంలో కూడా ఒకరికంటే ఎక్కువ మందికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారు. కానీ ఇప్పుడు మాత్రం పవన్ కల్యాణ్ ఒక్కడే డిప్యూటీ సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి నారా లోకేశ్‌కు కూడా డిప్యూటీ సీఎం ఇస్తే వచ్చే నష్టమేమీ లేదు. అందుకే తెలుగు తమ్ముళ్ల నుంచి ఈ వాదనను బలంగా తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు నుంచి టీడీపీ నాయకుల నుంచి ఈ వాదన వినిపించగా.. తాజాగా వైఎస్ఆర్ జిల్లాలో కూడా టీడీపీ నేతల నుంచి ఈ వాదనను తీసుకొచ్చారని అనుకుంటున్నాయి. మరి నిజంగా పవన్ కల్యాణ్‌కు కాంపిటీషన్‌గా లోకేశ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారో లేదో చూడాలి.

# కృష్ణా ముంపునకు శాశ్వత పరిష్కారం

**గుంటూరు :** గుంటూరు జిల్లా తాడేపల్లి ప్రాంతానికి కృష్ణా వరదల నుంచి శాశ్వత విముక్తి లభించనుంది. ఇప్పటికే విజయవాడ వైపు కృష్ణా నది పరవళ్లు పేదల ఇళ్లను ముంపు గురికాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణం జరగ్గా ఇప్పుడు నదికి కుడి గట్టున గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లి గ్రామ పరిధిలో కూడా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నారు.ప్రకాశం బ్యారేజీ నిర్మాణం పూర్తైన తర్వాత కృష్ణా నదికి వచ్చే వరదలు జనావాసాలను ముంచెత్తకుండా నాలుగైదు దశాబ్దాల క్రితమే బ్యారేజీ ఎగువన, దిగువన కరకట్టల్ని నిర్మించారు. కాలక్రమంలో ఇరిగేషన్ శాఖ నిర్వహణ లోపంతో కట్టలకు దిగువున వ్యవసాయానికి పరిమితం కావాల్సిన భూభాగాల్లో నివాసాలు వెలిశాయి.ప్రభుత్వాలు కూడా నదీ పరివాహక ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తూ వచ్చాయి. గత యాభై ఏళ్లుగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఇలా వేల సంఖ్యలో నదీ తీర భూముల్లో ఇళ్ల నిర్మాణం జరిగింది. లక్షల్లో జనావాసాలు వెలిశాయి. వాటిని తొలగించడం సాధ్యం కాని స్థితికి పరిస్థితి చేయి దాటిపోయింది. దీంతో రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగరం వైపు మొదట రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయంలో యనమలకుదురు ప్రాంతంలో మొదట రిటైనింగ్ వాల్ నిర్మాణం మొదలైంది. 2019-24 మధ్య కృష్ణలంక నుంచి యనమల కుదురు వరకు శాశ్వతంగా గోడ నిర్మాణం చేపట్టారు. విజయవాడ వైపు కృష్ణా వరదల నుంచి కొంత మేరకు విముక్తి లభించింది.విజయవాడ వద్ద కృష్ణా నది ఎడమవైపు మార్జిన్ లో వరద రక్షణ గోడను నిర్మించడం వల్ల గత ఏడాది సెప్టెంబరులో కృష్ణా నది వరద సమయంలో



11.43 లక్షల క్యూసిక్కుల వరద ప్రవాహం వచ్చినప్పటికీ కృష్ణ లంక, రాణీగారి తోట తదితర పల్లపు ప్రాంతాలు ముంపుకు గురికాలేదు. ఇప్పుడు తాడేపల్లి వైపు కూడా రిటైనింగ్ నిర్మాణానికి ఏపీ క్యాబినెట్ అమోద ముద్ర వేసింది. కృష్ణా కుడిగట్టు భాగం మంగళగిరి నియోజక వర్గంలోకి వస్తుంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మంగళగిరిలో వైసీపీ ప్రాతినిథ్యం వహించేది. విజయవాడలో గోడ నిర్మాణం జరుగుతున్న సమయంలోనే స్థానికులు తాడేపల్లి వైపు కూడా గోడ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం స్పందించలేదు. దీంతో 2020-24 మధ్య కాలంలో కృష్ణా నదికి వరదలు వచ్చిన సమయంలో తాడేపల్లిలోని సుందరయ్య నగర్, సీతానగరం ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. గత ఏడాది కృష్ణా నదికి వరదలు ముంచెత్తిన సమయంలో ఈ ప్రాంతాలు రోజుల తరబడి ముంపులో ఉండాల్సి వచ్చింది. దీంతో స్థానికులు మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేయడంతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి.ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదికి కుడి మార్జిన్ లో 0.9 ఐఓ నుండి 2.61 ఐఓ వరకు వరద రక్షణ గోడ నిర్మాణ పనులకు రూ.294.20 కోట్లతో పరిపాలన అనుమతి మంజూరీ కోసం చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కృష్ణా నది కుడివైపు మార్జిన్ లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మిస్తారు. తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ తదితర పల్లపు ప్రాంతాల ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ వరద రక్షణ గోడ నిర్మాణానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలి

-మొదటిపేజీ తరువాయి

తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని పవన్ అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరివల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటి కార్మికులను సన్మానించారు.

## టార్గెట్ పవనేనా..



-మొదటిపేజీ తరువాయి

సమాచారం అందించారు. అలాగే గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం విషయాన్ని తెలియజేశారు.

ఈ అనుమానిత డ్రోన్ దాదాపు 20 నిమిషాల పాటు ఎగిరినట్టు గుర్తించారు. ఈ విషయాన్ని పవన్ క్యాంపు కార్యాలయ వర్గాలు తీవ్రంగా పరిగణించాయి. పవన్ భద్రత పట్ల ఆందోళన వ్యక్తం చేశాయి. డ్రోన్ ఎగరడంపై పవన్ క్యాంపు కార్యాలయ సిబ్బంది డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ కు, ఎస్పీకి కూడా సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన పోలీసులు... పవన్ క్యాంపు కార్యాలయం సమీపంలోని సీసీటీవీ ఫుటేజిలను పరిశీలిస్తున్నారు.

కాగా, నిర్మాణంలో ఉన్న పార్టీ కార్యాలయం భవనంపై డ్రోన్ ఎగరడం పలు అనుమానాలను తావిస్తోంది. ఇటీవల అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పర్యటనకు పవన్ కల్యాణ్ వెళ్లగా అక్కడ నకిలీ ఐపీఎస్ హడావుడి చేశారు. అనంతరం అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడలో ఇటీవల ప్రారంభమైన బుక్ ఫెస్టివల్‌లో స్టాల్స్‌ను పవన్ పరిశీలిస్తుండగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తాజాగా జనసేన కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగిరింది. ఇలాంటి వరస ఘటనలతో జనసేన శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నేతపై ఎవరైనా కుట్రలు పన్నుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్..
## చిన్నపిల్లలే లక్ష్యం.. సినిమా లెవల్ స్టోరీ..



**పల్నాడు:** నరసరావుపేటలో చిన్నారులతో దొంగతనాలు చేయిస్తూ ఓ ముఠా రెచ్చిపోతోంది. అమాయక పిల్లలను డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్న ముఠా సభ్యులు వారితో చోరీలు చేయిస్తున్నారు. మాట వినని వారిని చంపేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కలం పట్టాల్సిన చేతితో కత్తులు పట్టేలా చేస్తున్నారు. జేబులు కత్తిరించాలని, డబ్బులు, ఫోన్లు ఏవి కనిపిస్తే అవి ఎత్తుకు రావాలని హుకుం జారీ చేస్తున్నారు. తాము చెప్పిన పని చేయకపోతే ప్రాణాలతో ఉండరని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దీంతో చిన్నారులు బిక్కుబిక్కుమంటూ వారు చెప్పిందల్లా చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. నరసరావుపేట వరవకట్టకు చెందిన షేక్ ఫారూక్, షారూ ఇద్దరు అన్నదమ్ములు. వీరిద్దరూ గత కొన్నేళ్లుగా దొంగతనాల్లో కొత్త పంథా ఎంచుకున్నారు. వీరు నేరుగా ఫీల్డ్‌లోకి దిగకుండా అమాయక పిల్లలను రంగంలోకి దింపుతున్నారు. ముందు చిన్నారులకు మాయమాటలు చెప్పి వారికి డ్రగ్స్, గంజాయి అలవాటు చేస్తున్నారు. మత్తుకు బానిసలుగా మార్చి వారితో చేయరాని పనులు చేయిస్తున్నారు. చిన్నారులు గంజాయికి బానిసలుగా మారిన తర్వాత వారిచేత సెల్ ఫోన్ దొంగతనాలు, గంజాయి రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయిస్తున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ఇళ్లు, మార్కెట్, రద్దీగా ఉండే ప్రాంతాలకు మైనర్లను పంపించి చేతివాటం ప్రదర్శించేలా చేస్తున్నారు. ఈ విధంగా చిన్నారులతో ఇప్పటివరకూ 150 దొంగతనాలు చేయించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా, రెండు నెలల క్రితం దొంగతనం చేస్తూ నరసరావుపేట పోలీసులకు ఓ బాలుడు చిక్కాడు. దీంతో అతడిని జువైనల్ హోమ్‌కు తరలించారు. ప్రస్తుతం అతను జువైనల్ హోమ్ నుంచి బయటకు వచ్చాడు. ఇంటికి వచ్చిన ఆ చిన్నారి ఇకపై దొంగతనాలు మానేయాలని నిర్ణయించుకున్నారు. అయితే బాలుడి ఇంటికి వచ్చిన షారూక్ సోదరులు.. మళ్లీ చోరీలు చేయాలంటూ వేధించడం మ్మొదలుపెట్టారు. తాను అలాంటి పనులు చేయనని ఎన్నిసార్లు చెప్పినా.. చేయాల్సిందే అంటూ బెదిరింపులకు దిగారు. వారి వేధింపులు తాళలేక ఆ బాలుడు పోలీసులను ఆశ్రయించాడు. మత్తుపదార్థాలు అలవాటు చేసి వారిద్దరూ దొంగతనాలు చేయిస్తున్నారని అసలు విషయాన్ని పోలీసులకు తెలిపాడు. మత్తుమందు తీసుకున్నప్పుడు ఏం చేస్తున్నామో కూడా తెలియడం లేదని వాపోయాడు. దొంగతనాలు, గంజాయి రవాణా సహా అనేక అంసాఘిక కార్యక్రమాలు చేయిస్తున్నారని, చేయకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని వివరించాడు. వారి నుంచి రక్షించాలంటూ వేడుకున్నాడు. ఈ ఘటనపై పోలీసులు సీరియస్ అయ్యారు.

## ఆ విషయంలో కేంద్రానిది చారిత్రాత్మకమైన నిర్ణయం

**అమరావతి:** కూటమి ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని తాము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీకి రూ.11, 440కోట్లు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామిలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత అని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని చెప్పారు.


# సంపాదకీయం

## ఈ తీర్పు మనువాదులకు చెంపపెట్టు!

ఉన్నది ఉన్నట్లు చెప్పినా తమ మనోభావాలను దెబ్బ తీశారంటూ దెబ్బలాటలకు దిగుతున్న పరిస్థితి. తరతరాలుగా జరుగుతున్నదే. భూమి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని నాటి క్రైస్తవ మతగ్రంథాలు, జ్యోతిష గ్రంథాలు చెప్పినది వాస్తవం కాదని సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నదని నిరూపించిన ఖగోళ శాస్త్రజ్ఞుడు నికోలస్ కోపర్నికస్‌పై ఐదు వందల సంవత్సరాల క్రితమే నాటి క్రైస్తవ మతవాదులు దాడి చేశారు, మూర్ఖుడని నిందించారు. చరిత్రలో ఏ మతవాదీ నిజాన్ని అంగీకరించిన దాఖలా లేదు. మన దేశంలో హిందూత్వ, ఇస్లామిక్, క్రైస్తవ మతవాదులు దానికి అతీతులు కాదు. అలాంటి వారికి 2025 జనవరి మొదటి వారంలో మద్రాస్ హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చింది. తమిళనాడులో విడుతలై చిరుతాయిగల్ కచ్చి (విసికె) అనే పార్టీ ఎంపీ తిరుమావళవన్. అతని మీద 2020లో ఒక ప్రైవేటు కేసు నమోదైంది. అదేమిటంటే పెరియార్ అనే యూట్యూబ్ ఛానల్‌లో ఫిర్యాదుదారు ఒక కార్యక్రమాన్ని చూశారు. తిరుమావళవన్ మరొక వ్యక్తితో కలసి హిందూ మహిళల గురించి బహిరంగంగా చెప్పిన మాటలు వారి స్థాయిని దిగజార్చేవిగా ఉన్నాయని, వారి గురించి ఒక తప్పుడు కథనాన్ని చెప్పారని, వాటిని విని ఒక హిందువుగా అవమానకరంగా భావించానని, తన మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నందున తగిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నది కేసు సారం. ఆ కేసులో పసలేదని దాన్ని కొట్టివేయాలంటూ తిరుమావళవన్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దాని మీద విచారణ జరిపిన న్యాయమూర్తి పి.వేలుమురుగన్ కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కరోనా సమయంలో 'పెరియార్-భారత రాజకీయాలు' అనే అంశంపై యూరోపియన్ పెరియార్ అంబేద్కర్ కామ్రేడ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సమావేశంలో తిరుమావళవన్ ప్రసంగించారు. దానిలో మనుస్మృతిలో ఉన్న కొన్ని అంశాలను ప్రస్తావించారు. అవి తమ మనోభావాలను దెబ్బ తీశాయన్నది కేసు. అయితే తిరుమావళవన్ మనుస్మృతిలో ఉన్న అంశాలను ప్రస్తావించి వాటికి అర్థం చెప్పారు. తానుగా కొత్తగా చెప్పిందేమీ లేనందున ఎలాంటి చర్య తీసుకోనవసరం లేదంటూ న్యాయమూర్తి కేసును కొట్టివేశారు. తిరోగామి భావజాలం గురించి గతంలోనే అనేక మంది చీల్చి చెండాడారు. వాటిని పునశ్చరణ చేయవచ్చు, మరింతగా వివరించవచ్చు. అంతే కాదు ఈ తీర్పుతో ఒకటి స్పష్టమైంది. ఎవరినీ కొట్టావద్దు తిట్టావద్దు, పురాతన సంస్కృత గ్రంథాల్లో ఉన్న వాటి అసలు అర్థాలను చెబుతూ వాటిని జనంలోకి మరింతగా తీసుకువెళితే చాలు. ముంజేతిని చూసుకొనేందుకు అద్దాలు అవసరం లేదు. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని 2020 నవంబరులో జస్టిస్ ఎం సత్యనారాయణన్, జస్టిస్ ఆర్ హేమలత డివిజన్ బెంచి కొట్టివేసింది. ఎస్ కాశీరామలింగం దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో బిజెపి నేత, న్యాయవాది ఆర్‌సి పాల్ కనకరాజ్ వాదించారు. ఉనికిలో లేని మనుస్మృతిని నిషేధించాలని పార్లమెంటు సభ్యుడు కోరుతూ చేసిన ప్రసంగం అశాంతికి, వివిధ తరగతులను రెచ్చగొట్టటానికి దోహదం చేసినందున సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని కోర్టును కోరారు. ప్రసంగం చేయటమే గాక దాన్ని నిషేధించాలని కూడా డిమాండ్ చేశారన్నారు. మనుస్మృతి రాజ్యాంగ బద్ధమైనదేమీ కాదని, అందువలన దాన్ని ఫలాన విధంగానే చదవాలనే నిబంధనేమీ లేదని, రెండు వేల సంవత్సరాల నాటి గ్రంథానికి భాష్యాలు చెప్పవచ్చని అందువలన ఎంపీపై చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని కోర్టు తీర్పు చెప్పింది. దానిలో చెప్పిన నైతిక నియమావళి రాజ్యాంగబద్ధం కాదని, వాటిని అమలు జరపలేమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. వాద ప్రతివాదనల సందర్భంగా తమ పిటీషన్‌ను ఉపసంహ రించుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అంశాలతో మరొక పిటీషన్ దాఖలు చేసేందుకు అనుమతించాలని న్యాయవాది పాల్ కనకరాజ్ కోర్టును కోరారు. చివరికి పిల్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ అంశం మీదే జిల్లా కోర్టులో ఒక ప్రైవేట్ కేసును దాఖలు చేశారు.దాన్ని ఈ నెలలో హైకోర్టు కొట్టివేసింది. మద్రాస్ హైకోర్టు తీర్పు మరో ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది. కర్ణాటకలో మైసూరు విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్, ప్రముఖ రచయిత, హేతువాది కెఎస్. భగవాన్. రామాయణం ఉత్తరకాండలో ఉన్న వాటిని గురించి చెప్పినం దుకు హిందూత్వవాదులు అంతుచూస్తామని బెదిరించారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆయన ఈ అంశాలను చెబుతున్నారు. ఉత్తరకాండలో ఉన్నదాని ప్రకారం రాముడు పదకొండువేల సంవత్సరాలు పాలించలేదని, పదకొండు ఏళ్లు మాత్రమే రాజుగా ఉన్నట్లు, అడవుల్లో తాను మద్యం తాగుతూ సీతాదేవిని కూడా తాగమని కోరినట్లు, కొందరు రామరాజ్యం తెస్తామని చెబుతున్నారని, రాముడు ఆదర్శప్రాయుడేమీ కాదని భగవాన్ చెప్పిన అంశాలు తమ మనోభావాలను గాయపరచినట్లు కొందరు ప్రైవేటు కేసును దాఖలు చేశారు. సీతాదేవిని అడవుల పాల్జేసి పట్టించుకోని, శూద్రుడైన శంబుకుణ్ని వధించిన రాముడిని ఎలా సమర్థిస్తారని భగవాన్ ప్రశ్నించారు. "ప్రొఫెసర్ కల్‌బుర్గి, గోవింద్ పన్సారే, నరేంద్ర దబోల్కర్‌లను హత్య చేసినవారు ఇప్పుడు నన్ను కూడా చంపుతామని బెదిరిస్తున్నారు. వారికి నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. మీరు మా మీద దాడి చేయవచ్చు, ముక్కలుగా నరకవచ్చు కానీ మా రచనలు సజీవంగానే ఉంటాయి. వారు నన్ను చంపవచ్చు తప్ప. నా వైఖరిని మార్చలేరు" అని భగవాన్ స్పష్టం చేశారు. ఈ వివాదం తరువాత కొంత మంది అసలు ఉత్తరకాండను వాల్మీకి రాయలేదని, తరువాత కొందరు దాన్ని చేర్చారని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రామాయణాలు అనేకం ఉన్నాయి. దేన్ని సాధికారికంగా తీసుకోవాలో చెప్పినవారెవరూ లేదు. ఎవరికీ అలాంటి సాధికారత లేదు. ఎవరైనా పుచ్చుకుంటే దానితో అంగీకరించాలని కూడా లేదు. మనుస్మృతిలో రాసినవి, వాటి ఆచరణ చూసి తన మనోభావాలు తీవ్రంగా గాయపడిన కారణంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ వంద సంవత్సరాల క్రితమే దాన్ని తగులబెట్టి నిరసన వెల్లడించారు. సదరు మనువాదాన్ని మరింతగా ముందుకు తీసుకుపోవాలని, అది లేకుండా రచించిన రాజ్యాంగాన్ని విమర్శిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక సంపాదకీయాలు రాసింది. రాజ్యాంగ నిర్మాతలు పక్కన పెట్టిన మనుస్మృతిని తమ న్యాయశాస్త్ర విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. కోర్టులలో అమలు చేసే శిక్షాస్మృతులను పాఠాలుగా చెప్పాలి, శిక్షణ ఇవ్వాలి తప్ప ఇలాంటి చర్యలతో అధికారికంగా మనువాదులను తయారు చేసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఇలాంటి బలవంతాలు చేసే శక్తులు ఒక వైపు రెచ్చిపోతుంటే మరోవైపు దాన్ని వ్యతిరేకించేవారు కూడా ఎప్పటికప్పుడు తయారవుతారు. నూతన ఆర్థిక విధానాల పేరుతో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశంలో ఆర్థిక అసమానతలను మరింతగా పెంచి, కార్పొరేట్ జలగలకు జనాలను అప్పచెప్పాయి. వాటిని మరింత వేగంగా అమలు జరుపుతున్న బిజెపి నూతన విద్యావిధానం పేరుతో తన కాషాయ ఎజెండాను దేశం మీద రుద్దేందుకు పూనుకుంది. దానిలో భాగమే సిలబస్‌లో మనువాదాన్ని చేర్చటం. మరింతగా మనువాదులను న్యాయ వ్యవస్థలో చేర్చేందుకు వేసిన పథకమిది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు విద్య, సమాన హక్కులు, సాధికారతను పూర్తిగా వ్యతిరేకించే తిరోగమన భావాలను బలవంతంగా అధ్యయనం చేయించేందుకు చూస్తున్నారు. అంతేకాదు, శూద్రులు, దళితులుగా ఉన్న 85 శాతం మంది గురించి కూడా దాన్నిండా వ్యతిరేకతలే, మొత్తంగా మన రాజ్యాంగానికి, దానికి స్ఫూర్తికి వ్యతిరేకమైనది. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో భగత్ సింగ్ స్టూడెంట్స్ మోర్చా (బిఎస్ఎం)కు చెందిన వారు డిసెంబరు 25న మనుస్మృతి గ్రంథంపై ఒక చర్చ నిర్వహించారు. తరువాత తగుల బెట్టేందుకు నిర్ణయించారు. ఆ సందర్భంగా ముగ్గురు విద్యార్థినులతో సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేసి కేసు పెట్టారు. పదిహేడు రోజుల తరువాత వారు బెయిలు మీద జనవరి 11న విడుదలయ్యారు. ఈ విశ్వవిద్యాలయంలో మనుస్మృతిపై పరిశోధన చేసే వారికి ఫెలోషిప్ ఇస్తున్నారు. దాని గురించి చర్చించేవారిని తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మన నేతన్నలను దెబ్బతీసిన విదేశీ వస్త్రదహనం ఒక పోరాట రూపంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే విధంగా దిష్టిబొమ్మల దహనం కూడా. సమాజంలో స్త్రీలు, మెజారిటీ కులాల వారిపట్ల వివక్ష, దురాచారాలను ప్రోత్సహించే మనుస్మృతికి వ్యతిరేకంగా ఒక నిరసన రూపంగా దాని దహనాన్ని అంబేద్కర్ ఎంచుకున్నారు. తొలిసారిగా 1927లో స్వయంగా ఆపని చేశారు. అప్పటి నుంచి ప్రతి ఏటా డిసెంబరు 25ను మనుస్మృతి దహన దినంగా పాటిస్తున్నారు. ఎక్కడో అక్కడ అది కొనసాగుతూనే ఉంది. బెనారస్ విశ్వవిద్యాలయ విద్యార్థులు హింసాకాండకు, దాడులకు పాల్పడ్డారంటూ తప్పుడు కేసులు పెట్టారు. కస్టడీలో పోలీసులు వారిని కొట్టారు, దుస్తులు చించివేశారు, బెదిరించారు.

# సంస్కరణాభిలాషి దేవేంద్రనాథ్ ఠాగూర్

దేవేంద్రనాథ్ ఠాగూర్ ( మే 15 1817 - జనవరి 19 1905) హిందూ తత్వవేత్త, బ్రహ్మ సమాజంలో మత సంస్కర్త. బ్రహ్మ సమాజ చరిత్రలో దేవేంద్రనాథ్ ఠాగూర్ పాత్ర ఎన్నదగినది.దేవేంద్రనాథ్ ఠాగూర్ ఈ దేశం సృష్టించిన గొప్ప మత మేధావులలో ఒకరు. ఆయనను. పూర్వ నిజంగా ఋషుల వారసునిగా భావించేవారు.. ఆయన స్వభావం ముఖ్యంగా ఆధ్యాత్మికం. ఆయన హిందూ మత సంస్కరణానికి కృషి చేశారు. 1848లో బ్రహ్మో మతం స్థాపించిన వ్యక్తి. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆయన కుమారుడే. దేవేంద్ర నాథ్ ఠాగూర్ ధనిక కుటుంబంలో బెంగాల్ లో శ్రీలైదాహలో జన్మించారు. ఆయన తండ్రి ప్రముఖ విద్వాంసులు, ఆధ్యాత్మిక వేత్త ద్వారకానాథ్ ఠాగూర్. దేవేంద్రనాథ్ వంశస్థులు తరతరాలుగా స్థితిమంతులే కాక ఉన్నత విద్యావంతులు, వారి రంగాల్లో నిపుణులూ కూడా అయి ఉన్నారు. దేవేంద్రనాథ్ ఠాగూర్ తండ్రి ద్వారకానాథ్, ఆయనలోని దాతృత్వ గుణం కారణంగా ప్రిన్స్ అనే పేరుతో పిలిచేవారు. ద్వారకానాథ్ ఠాగూర్ ఆనాటి వంగదేశంలో సంస్కర్తగా, మతకర్తగా ప్రఖ్యాతులైన రాజా రామ్మోహనరాయ్‌తో సన్నిహిత సంబంధా లు ఉండేవి. ఆయన సంస్కరణాభిలాషను, హిందూమత ఔన్నత్య చింతననూ ద్వారకానాథ్ అభినందించేవారు. రామ మోహనరాయ్ ప్రారంభించిన బ్రహ్మ సమాజంపై సమాజం లోని నలువైపులా ఆరోపణలు, వ్యతిరేకత ప్రారంభమైన రోజుల్లో ద్వారకానాథ్ బ్రహ్మసమాజానికి, రామ్మోహనరాయ్‌కీ ప్రధాన సహాయకునిగా ఉండేవారు. ఠాగూరు కుటుంబపు జాగీరైన జాకో సంకోలోని ఒక భవనంలో బ్రహ్మసమాజపు మొదటి ప్రార్థనాలయాన్ని నిర్మించారు. దానికి బ్రాహ్మ సమాజం అని పేరుపెట్టారు రామ్మోహనరాయ్. ఆపైన జొరా సంకోలో ఠాగూరు వంశస్థులందరూ బ్రహ్మ సమాజీకులుగా మారారు. రామ్మోహనరాయ్ క్రైస్తవ మతప్రచారాన్ని తిప్పికొ ట్టేందుకు మిషనరీ పాఠశాలలకు ప్రతిగా ప్రారంభించిన విద్యాలయాల్లో కూడా ఠాగూర్ వంశస్థులే తొలి విద్యార్థులుగా చేరారు. దేవేంద్ర నాథ్ తండ్రి జమీందార్ అయిన ద్వారకానాథ్, అనేక ఆస్తులు... టీ, జనపనార వ్యాపారం, చక్కెర శుద్ధి, వార్తాపత్రికలు, షిప్పింగ్ వంటి వ్యాపారాలను కలిగి ఉండేవారు. 18 సంవత్సరాల వయస్సులో, దేవేంద్రనాథ్ ప్రాపంచిక వ్యవహారాలతో తండ్రి వారసత్వాన్ని కొనసాగి స్తూనే, తన ఆలోచనలకు అనుగుణంగా వ్యవహారాలను కొనసాగిస్తున్న సమయాన ఏదో తెలియని నిర్లిప్త భావాన్ని పెంచుకున్నారు. కొంత కాలానికి వ్యాపార నిర్వహణ చాలా వరకు సిబ్బందికి అప్పగించారు. తన సమయాన్ని ఆధ్యాత్మిక



సత్యంపై గడపాలని ఎంచుకున్నారు. అది జీవితకాల అన్వేషణగా మారింది. 1848లో బ్రహ్మోయిజం అనే మతాన్ని స్థాపించారు. దేవేంద్రనాథ్ ఆది ధర్మ సిద్ధాంతాన్ని బ్రహ్మ ధర్మ బీజ్ (బ్రహ్మ ధర్మానికి బీజం)గా క్రోడీకరించారు. 1950 లో, అతను ప్రాథమిక సూత్రాలను పొందుపరుస్తూ బ్రహ్మ ధర్మ అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఈ సూత్రాలు ఏకేశ్వరోపాసన, హేతుబద్ధతను నొక్కిచెబుతాయి. 19 జనవరి 1905న మరణించే వరకు దానికి నమ్మకంగా ఉన్నారు, దానిని మరియు సేవించారు. రాజా రామ్ మోహన్ రాయ్ యొక్క బ్రహ్మ సభ (తరువాత బ్రహ్మ సమాజం) నుండి ప్రేరణ పొందిన, బ్రహ్మోయిజం అనేది 19వ శతాబ్దపు బెంగాల్ ప్రతిఘటనకు కీలకమైన సంస్కరణవాద మతం. ఇది ఉపని షత్తుల పఠనాలపై ఎక్కువగా ఆధారపడింది. ఉపనిషత్తులను అనుసరించిన దేవేంద్ర నాథ్ మాస్టర్ గా తర్వాత మహర్షి అయ్యారు. బ్రహ్మ సభకు ప్రారంభ సందర్శనలలో, అన్ని కులాలు, మతాల ప్రజలు వివక్ష లేకుండా ఎలా స్వాగతించ బడ్డారో ఆయన గమనించారు. తత్వబోధిని అనే పత్రికను 1843లో స్థాపించి, నాటి సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాలకు, మిషనరీల ద్వారా ధార్మిక పరివర్తనకు వ్యతిరేకంగా ప్రచురణల పరంపర కొనసాగించారు. ఆయన మొదట తత్వబోధిని సభ అనే ప్రత్యేక వేదాంత సమాజాన్ని నడిపారు, కాని తరువాత రెండింటినీ విలీనం చేసి బ్రహ్మో ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించుకున్నారు. నేను బ్రహ్మసమాజాన్ని సంస్కరించే బాధ్యతను స్వీకరించాను మరియు దానితో తత్వబోధిని సభను విలీనం చేసాను, "అని ఆయన తన ఆత్మకథలో రాశారు. తత్వబోధిని సభ బ్రహ్మ సమాజ ప్రయోజనాలను మరింత పెంచేలా ఏర్పాటు చేయ బడింది. ఆయన అమితంగా ఇష్టపడే అమ్మమ్మ మరణం దేవేంద్రునిలో మౌలిక మార్పుకు కారణమైంది. ఆమె మరణం యువకుడైన దేవేంద్రనాథ్‌ను శాశ్వతంగా మార్చేసింది. "నేను ఇక ఇదివరకటి మనిషిలా లేను. నాలో సంపద పట్ల బలమైన విరక్తి ఏర్పడింది. నేను కూర్చున్న ముతక వెదురు చాప నాకు సరిపోయే ఆసనంగా అని అనిపించింది, తివాచీలు, ఖరీదైన వస్తువులు ద్వేషపూరితంగా అనిపించాయి, నా మనస్సులో ఇంతకు ముందు అనుభవించని ఆనందం మేల్కొంది, "అని ఆయన పేర్కొన్నారు.వృద్ధాప్యంలో, దేవేంద్రనాథ్ మరింత ఒంటరిగా మారారు, తాము స్థాపించిన మతం వ్యవహారాల నుండి వైదొలిగి, మరింత శాంతియుత వాతావరణాన్ని కోరుకున్నారు. 1860వ దశకంలో, శాంతినికేతన్‌కు వెళ్లారు. అక్కడ గ్రంథాలను చదవడం మరియు బ్రహ్మోయిజం యొక్క పరిమితులను గురించి ఆలోచించడం కొనసాగించారు. ఆయన అమితంగా ప్రేమించే రూపం ఆయన దైవం బ్రహ్మ."నేను వెళ్లి ఒక అశ్వత్థ చెట్టు క్రింద కూర్చున్నాను, ఆత్మలో నివసించే పరమాత్మ గురించి ధ్యానం చేయడం ప్రారంభించాను, " అని తమ మొదటి బ్రహ్మ దర్శనంపై రాశారు. "నా మనస్సు భావోద్వేగాలతో నిండిపో యింది, నా కళ్ళు కన్నీళ్లతో నిండిపోయాయి. ఒక్కసారిగా నా హృదయ కమలంలో బ్రహ్మదేవుని ప్రకాశించే దృశ్యం కనిపించింది. నా శరీరమంతా పులకించింది. నేను అన్ని స్థాయిలకు మించిన ఆనందాన్ని అనుభవించాను". కుల వ్యవస్థను త్యజించడం, విగ్రహారాధనతో సహా సంస్కరణవాద విధానం, ఆ కాలంలోని అత్యంత ప్రభావవంతమైన మతాలలో ఒకటిగా బ్రహ్మోయిజాన్ని మార్చింది. దాని ఆలోచనలు ప్రజలను ఆలోచింప చేశాయి. దేవేంద్రనాథ్ ఆధ్వర్యంలో బ్రహ్మోయిజం ప్రభావం భారతదేశం అంతటా వ్యాపించి, అతను ప్రత్యేక ఆధ్యాత్మిక సాఫల్య వ్యక్తిగా ఖ్యాతిని పొందాడు మరియు మహర్షిగా పిలువబడ్డాడు. దేవేంద్రనాథ్‌ను సందర్శించిన 19వ శతాబ్దపు గొప్ప హిందూ ఋషి శ్రీరామకృష్ణ అతని ఆధ్యాత్మిక స్థాయిని ధృవీకరించారు. బెంగాల్ పునరుజ్జీవనం మరియు హిందూ మతం యొక్క సంస్కరణ మరియు పునరుజ్జీవనంలో దేవేంద్రనాథ్ పాత్రలు నిస్సందేహమైనవి.

# విజయానికి స్ఫూర్తి ప్రదాత

ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికాతో 20 ఏళ్లు పోరాటం చేసి, ఎదురే లేదనుకుని విర్రవీగిన అమెరికా మెడలు వంచి విజయం సాధించిన దేశం వియత్నాం. అమెరికాపై సాధించిన విజయం తర్వాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి ఇలా ప్రశ్నించాడు. "మీరు అమెరికాను ఎలా ఓడించారో ఎవరికీ అంతుబట్టడం లేదు" అని. ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు వియత్నాం అధ్యక్షుడు చెప్పిన సమాధానం... "శక్తివతంమైన అమెరికాను ఓడించడానికి నేను గొప్ప దేశభక్తిగల భారతీయ రాజు చరిత్రను చదివాను.... ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది యుద్ధనీతి, ప్రయోగాలతో విజయం సాధించాం" అని అన్నాడు. ఎవరా భారతీయ రాజు? అని విలేకరి అడిగితే వియత్నాం అధ్యక్షుడు లేచి నిలబడి ఆయనే రాజస్థాన్‌లోని "మేవాడ్ వీరుడు మహారాజు రాణా ప్రతాప్ సింగ్" అని గర్వంగా ప్రకటించాడు. మహారాణా ప్రతాప్ సింగ్ పేరు చెప్పేటప్పుడు అతడి కళ్లల్లో వీరత్వం తొణికిస లాడింది. "అలాంటి రాజు మా దేశంలో జన్మించి ఉంటే మేము ఈ ప్రపంచాన్నే జయించే వారమని" అన్నాడు. కాలక్రమంలో వియత్నాం అధ్యక్షుడు చనిపోయిన తర్వాత అతడి సమాధి మీద "ఇది మహారాణా ప్రతాప్ యొక్క శిష్యుడిదని" రాశారు. కొన్నేళ్లకు వియత్నాం విదేశాంగమంత్రి భారత పర్యటనకి రావడం జరిగింది. దేశంలోని గొప్పవారికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయనకు మొదట గాంధీ సమాధి చూపించారు. ఆ తర్వాత ఎర్రకోట ఇలా చూపించే టప్పుడు... వియత్నాం మంత్రి మహారాణా ప్రతాప్ సమాధి ఎక్కడ? అని ప్రశ్నించాడు. ఆ మంత్రి ప్రశ్నకు ఆశ్చర్య పోయిన భారత అధికారి ఉదయపూర్‌లో ఉందని తెలిపాడు. ఆయన ఉదయ్‌పూర్ వెళ్లి సమాధిని దర్శించి, అక్కడ నుంచి "పిడికిడు మట్టిని" తీసుకొని తన బ్యాగ్‌లో వేసుకున్నాడు. దీన్ని గమనించిన భారత అధికారి మట్టిని బ్యాగ్‌లో ఎందుకు పెట్టు కున్నారని అడిగాడు.... ఇదే మట్టి దేశ భక్తులైన వీర పుత్రులకు జన్మనిచ్చింది... అందుకే దీన్ని తీసుకెళ్లి మాదేశం మట్టిలో కలుపుతాను. ఇలాంటి రాజు ప్రేరణతో అక్కడ కూడా దేశభక్తులు జన్మిస్తారని.... మహారాణా ఈ దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ రాజని" అన్నాడు. రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 1540 మే 9 (జ్యేష్ఠ శుక్ల తదియ) రాజస్థాన్‌లోని కుంబల్‌లో జన్మించాడు. 1568లో మేవాడ్ పాలకుడిగా బాధ్యతలు చేపట్టిన మహారాణా 1597 వరకు పరిపాలించాడు. గొప్ప చక్రవర్తిగా చరిత్రకారులు పేర్కొన్న అక్బర్ ఆ సమయంలో ఢిల్లీ సింహాసనాన్ని పాలిస్తున్నాడు. స్వాతంత్రం, ఆత్మ గౌరవం కోసం నిరంతరం మొఘలులతో పోరాటం చేస్తూ రాణా ప్రతాప్ ఏనాడు తల వంచలేదు. మహారాణా ప్రతాప్ ఒకసారి తలదించి, తన కాళ్లమీద పడితే సగం హిందూస్థాన్‌కు రాజును చేస్తానని అక్బర్ ప్రతిపాదిస్తే, దాన్ని తుచ్ఛమైందిగా తిరస్కరించాడు. ఒకసారి భారత్ పర్యటన కోసం అబ్రహాం లింకన్ సిద్ధమవు తుండగా తన తల్లిని తిరిగి వచ్చే టప్పుడు ఏమి తీసుకు రావాలని అడిగాడు. దానికి ఆమె రాజస్థాన్‌లోని "మేవాడ్ నుంచి పిడికెడు మట్టి తీసుకురా", అక్కడి రాజు ఎంత విశ్వస పాత్రుడిగా ఉండే వాడంటే సగం దేశాన్ని ఇస్తామని ప్రలోభపెట్టినా తన మాతృ భూమినే కోరుకున్నాడు, కానీ స్వార్థం చూప లేదని చెప్పిందట. అయితే కొన్ని కారణాల రీత్యా అతని పర్యటన రద్దయ్యింది. ఈ విషయాలు "బుక్ ఆఫ్ ప్రెసిడెంట్ యుఎస్ఏ"లో పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. 235 కిలోల బరువున్న మహారాణా యుద్ధ సామగ్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో భద్రపరచ బడింది. భాలా (ఈటె) మాత్రమే 35 కిలోల బరువు ఉంటుంది. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న "రాంప్రసాద్" అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్ తోపాటు అయన ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘలులకు చెందిన 13 ఏనుగులను హత మార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగుల మీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి "పీర్ ప్రసాద్" అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టు కోకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేక పోయాను... మహారాణాను ఎలా వంచగలుగుతా అని అన్నాడట. మహా రాణా ప్రతాప్ సింహ్ చనిపోయాక అక్బర్ కూడా కన్నీళ్లు పెట్టుకున్నట్లు చరిత్ర కారులు పేర్కొన్నారు. రాణా గుర్రం అయిన "చేతక్" మహారాణాను మోస్తూ, 26 అడుగుల కందకం మీద నుంచి దూకి అది దాటిన తరువాత చనిపోయింది. అంతకంటే ముందే దానికి ముందు కాలు విరిగి ఉన్నప్పటికి ఆ కందకాన్ని దుమికింది. అది ఎక్కడైతే చనిపోయిందో, అదే ప్రదేశంలో దాని గౌరవార్థం చేతక్ మందిరం కట్టారు. చేతక్ ఎంత బలమైనదంటే తన ఎదుట ఏనుగుమీద ఉన్న సైనికుణ్ణి అందు కోవటానికి అంత ఎత్తులో గాలిలో ఎగిరేది. అంతటి శక్తి కలిగినది కనుకే చేతక్ పేరును ద్విచక్ర వాహనానికి పెట్టడం గమనార్హం. హల్దీ ఘాట్ యుద్ధం జరిగి 300 సంవత్సరాల తరువాత కూడా అక్కడి నేలలో కత్తులు లభించాయి. చివరి సారిగా 1985 లో ఒక ఆయుదం దొరికింది. "ఒంటరిగా, మరే రాజపుత్ర రాజ్యాల మద్దతూ లేకుండా మొగలు సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్యం, రాజపుత్ర శౌర్య ప్రతాపాలను, వారి ఆత్మ గౌరవాన్నీ, వారి విలువలనూ వివరించే గొప్ప గాథ. రాణా ప్రతాప్ అవలంబించిన యుద్ధ తంత్రాన్ని ఆ తరువాత మాలిక్ అంబర్, ఛత్రపతి శివాజీలు కూడా అనుసరించారని", చారిత్రికుడు సతీష్ చంద్ర పేర్కొన్నాడు.

# ఆధునిక ఆధ్యాత్మిక గురువు ఓషో

ఓషో (1931-1990), అసలు పేరు రాజనీష్ చంద్ర మోహన్ జైన్, 20వ శతాబ్దపు ప్రభావవంతమైన ఆధ్యాత్మిక గురువులలో ఒకరు. ఆయన తత్వశాస్త్రం, ఆధ్యాత్మికత, ప్రేమ, స్వేచ్ఛ వంటి అంశాలపై తన ప్రవచనాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేశారు. సంప్రదాయ ఆధ్యాత్మికతను విస్మరించకుండానే, ఆధునిక జీవన విధానానికి అనుగుణంగా ఆధ్యాత్మికతను ఎలా అనుసరించాలో చూపించారు. ఓషో 1931 డిసెంబర్ 11న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని కుచ్వాడా గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుంచి విభిన్న ఆలోచనా శైలితో, ప్రశ్నించే వాడిగా ఉండేవారు. సంప్రదాయాలకు లోబడకుండా జీవించడం ఆయనకు చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఓషో విద్యలో మెరుగైన ప్రతిభ కనబరిచారు. జబల్పూర్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందారు. విద్యార్థి జీవితంలోనే జీవితం లోని అర్థాన్ని తెలుసు కోవడంలో ఆసక్తి కనబరిచారు. ఓషో తత్వశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తూ సమాజంలోని సంక్షోభాలను పరిశీలించారు. బోధనల ద్వారా విద్యార్థులను ప్రేరేపిస్తూ, తత్వశాస్త్రంలో తన దృక్పథాన్ని వ్యక్తీకరించారు. ఓషో జీవితంలోని ప్రధాన మలుపు ఆయన ఆధ్యాత్మికతను అన్వేషించడం. 1960లలో భారతదేశం అంతటా పర్యటిస్తూ తన ప్రసంగాలతో ప్రజల మనస్సులను ప్రభావితం చేశారు. ఓషో తన బోధనల ద్వారా సంప్రదాయాలను ప్రశ్నిస్తూ, ఆధునిక ప్రపంచంలో వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇచ్చారు. స్వేచ్ఛను మానవ జీవితంలోని అత్యంత కీలక అంశంగా పరిగణించారు. వ్యక్తి తన స్వంత మార్గాన్ని అన్వేషించి, సంకెళ్ళను తెంచుకోవాలని సూచించారు. ఓషో రూపొందించిన "డైనమిక్ మెడిటేషన్" ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ఈ ధ్యాన పద్ధతులు శరీరాన్నీ, మనస్సునీ శుద్ధి చేసి, జీవనోత్సాహాన్ని పెంపొందించడంలో సహాయ పడతాయి. ఓషో ప్రేమను స్వేచ్ఛ, బాధ్యతలతో కూడిన వ్యక్తీకరణగా అభివర్ణించారు. నిజమైన ప్రేమ బంధనాలను కలిగించదని చెప్పారు. మతం అనే వ్యవస్థను విమర్శించినప్పటికీ, వ్యక్తిగత అనుభవం ద్వారా ఆధ్యాత్మికత ను పొందాలని అన్నారు. శాస్త్ర సాంకేతికతను ఉపయోగించుకుంటూ, ఆధునిక జీవనశైలిలో కూడా ఆధ్యాత్మికతకు స్థానం ఉందని అన్నారు. ఓషో జీవితంలో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయి. ఆయన మతాలపై, సంప్రదాయాలపై చేసిన విమర్శలు ఆయనకు అనేక శత్రువులను కల్పించాయి. 1981లో అమెరికాలోని ఒరెగాన్ రాష్ట్రంలో ఆయన స్థాపించిన "రజనీష్ పురం" ఆశ్రమం అనేక చట్టపరమైన సమస్యలకు కారణమైంది. ఆయన విమర్శలు, జీవిత విధానం కొంత మందిని ఆకర్షిస్తే, మరికొంత మందిని దూరం చేసింది. ఓషో అనేక ఉపన్యాసాలు ఇచ్చి వాటిని పుస్తకాల రూపంలో ప్రచురించారు. ఆయన రచనలు ప్రపంచ వ్యాప్తంగా అనేక భాషల్లోకి అనువదించ బడ్డాయి. "ది బుక్ ఆఫ్ సీక్రెట్స్", "జోయ్: ది హ్యాపినెస్ దట్ కమ్స్ ఫ్రమ్ వితిన్", "లవ్, ఫ్రీడమ్, అలోనెనెస్", "ధ్యానం: ఆర్ట్ ఆఫ్ ఎక్రాసి". ఓషో 1990 జనవరి 19న పూణేలోని తన ఆశ్రమంలో మరణించారు. ఆయన మరణం తర్వాత కూడా ఆయన బోధనలు ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మికతను ప్రేరేపిస్తున్నాయి.

# నూజివీడులో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి

# విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి







### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలు విడుదల

**గుంతకల్లు టౌన్ ప్రజా జ్యోతి::** ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 24 25 26 తేదీలలో ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఈరోజు బి టి పకీరప్ప భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి వినోద్ వెంకట్ నాయక్ అఖిల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన ఈ రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులను సైదాంతికంగా తయారు చేసేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. విద్యను పూర్తిగా కాషాయకరణ చేసే పద్ధతుల్లో బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి,,బ్రిటిష్ వారికి తత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడానికి ఏఐఎస్ఎఫ్ ఖండిస్తున్నామన్నారు.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేస్తుందన్నారు మేము అధికారంలోకి వస్తే విద్యార్థులు కవి చేస్తా మీవి చేస్తామని కళ్ళు బుల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు.. మేం అధికారంలోకి వస్తే ప్రతి బిడ్డకు 15వేల రూపాయలు ఇస్తామని తెలిపిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విద్యా సంవత్సరం అమలు చేయలేము రేపు విద్యా సంవత్సరం నుంచి ఇస్తామన్నారు మరి ఈ విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎవరిని అడగాలని ప్రశ్నించారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మీ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులు మరియు కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు 10 లక్షలకు పైగా వారి సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేక ఉంటా ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు పెండింగ్లో ఉంటే సంక్రాంతి కానుకగా 788 కోట్లు మాత్రమే ప్రకటిస్తే మిగతా డబ్బులు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు మాకు కావాల్సింది 788 కోట్లు కాదు చంద్రబాబు నాయుడు 3580 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలల గడుస్తున్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీ జీవో నెంబర్ 77 దాని మాట అసలు ఎక్కడ కూడా ప్రస్తావన రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు తక్షణమే పీజీ విద్యార్థులకు శాపంగా మన జీవో నెంబర్ 7 రద్దు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈ విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులలో సుదీర్ఘంగా మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ శిక్షణ తరగతులకు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రోహిత్ శివమణి పట్టణ కార్యదర్శి సమీర్ వినోద్ పట్టణ నాయకులు లక్ష్మణ్ రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు

# విగ్రహానికి పూలమాల వేసిన జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** స్వర్గీయ ఎన్టీ రామారావు పేదలకు ఒక రూపాయి బియ్యం అందించిన గొప్ప మహా వ్యక్తి అలా అనేక సంక్షేమ పథకాలకు ఆద్యాయుడు కూడా ఈయనే రాయలసీమకు సుభిక్షం చేయాలని ఉద్దేశంతోనే అందరిని సుజల స్రవంతి కార్యక్రమం అంకురార్పణ చేసింది కూడా రామారావు గారే తెలుగుదేశం తెలుగు గంగా ద్వారా చెన్నై పట్టణానికి తాగునీరు కూడా ఇచ్చారు స్వర్గీయ ఎన్టీఆర్ దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చేంతవరకు టిడిపి కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏ డి సి సి బ్యాంక్ అధ్యక్షులు సరపుటి సూర్యనారాయణ, అనంతపురం కమ్మ సంఘం అధ్యక్షులు ఎం నాగన్న, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు ,ఏపీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జయరాం నాయుడు ,మాజీ మేయర్ ఏపీ రాష్ట్ర కార్యదర్శిల తలారి ఆదినారాయణ, బుట్టా బుగ్గయ్య చౌదరి, రామలింగారెడ్డి ,టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళి ,దేవుళ్ల మురళి, ఏపీ క్రిస్టల్ అధ్యక్షులు ఈట స్వామి దాస్, ఏపీ గాండ్ల సాధికార సమితి అధ్యక్షురాలు విశాలాక్షి, జిల్లా కమిటీ సభ్యులు సరిపుటి రమణ, తెలుగు మహిళనాయకురాలు స్వప్న ,పల్లవి ,విజయ్ శ్రీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జనవరి 18 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** వెండితెర రారాజు,తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అజంతా సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తో ఎమ్మెల్యే ర్యాలీ నిర్వహించి, ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ "యుగపురుష డు,విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకు డిగా రాణించారు. తెలుగుద నానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం,సామాజిక న్యాయం,ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. సమాజ మే దేవాలయం- ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించారు. కోట్లాది హృదయాల్లో కొలువైన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం ఆయన వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, తెలుగుదేశం,బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు రక్త దాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. 14వార్డ్ ఇంచార్జి అశోక్ కుమార్ 22మందితో రక్త దానం చేయించడం జరిగింది. రక్తదానం చేసిన రక్త దాతలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణ స్వామి వారిని అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టార్టింగ్ కమిటీ మెంబర్ బిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు,మైనార్టీ నాయకులు గుజిరి ఖాజా, ఆటో ఖాజా,బిజెపి రాష్ట్ర నాయకురాలు వనగొంది విజయలక్ష్మి, టిడిపి నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,తలారి.మస్తానప్ప, నందీశ్వర్,నెలగొండ ఓన్నూర్, వాల్మీకి రాము,అంజి,కోడి శీన, పులికొండ మరియు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## ఈ నెల 19 న ముగ్గురు పాలకొల్లు మాజీ ఎమ్మెల్యేలకు సత్కారం.

**ముఖ్య అతిధిగా పాల్గొననున్న మంత్రి నిమ్మల.**

**పాలకొల్లు. జనవరి. 18.ప్రజాజ్యోతి.** క్షీరపురి సీనియర్ సిటిజన్స్ సంఘం వార్షిక సంబరాలు సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కళాతరంగణి ఆధ్వర్యంలో ఈ నెల 19 ఆదివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు జరిగే వార్షికోత్సవ సభ లో ముగ్గురు పాలకొల్లు మాజీ ఎమ్మెల్యేలను సన్మానిస్తున్నట్లు క్షీరపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ నరసింహారావు కార్యదర్శి గుత్తుల సత్యనారాయణలు తెలిపారు. వార్షిక సభలో తొలుత స్థానిక సీనియర్ సిటిజెన్స్ కళాకారుల ఏకపాత్రాభినయ ప్రదర్శనలు ఉంటాయని అనంతరం మాజీ మంత్రి, పాలకొల్లు మాజీ శాసనసభ్యులు చేగొండి హర రామ జోగయ్య అల్లు వెంకట సత్యనారాయణ డాక్టర్ త్సవటపల్లి సత్యనారాయణ మూర్తిలను ఘనంగా సత్కరించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ వార్షిక సభలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సంఘ అధ్యక్షులు వెంపరాల నారాయణమూర్తి, పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కారుమూరి వెంకట నరసింహారావు పాలకొల్లు యూనిట్ గౌరవాధ్యక్షులు వేగేశ్న వెంకట తిరుపతి రాజు సంఘ సభ్యులు పాల్గొంటారని కోశాధికారి మాఘం బాలకొండలరావు తెలిపారు.

## అంగన్వాడి సెంటర్లో స్వచ్ఛత దినోత్సవం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** ఈరోజు స్కావెంజర్స్ కాలనీ, అంగన్వాడి సెంటర్ లో స్వచ్ఛత దినోత్సవం నిర్వహించి సూపర్వైజర్ పుష్ప మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో పిల్లల తల్లుల ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ పరిశుభ్రత చేయించి స్వచ్ఛత దినోత్సవం ప్రతిజ్ఞ చేయించి మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశు భ్రత పాటించాలి ఈరోజు ప్రతి అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛత దినోత్సవం అంగన్వాడి పరిధిలో పరిశుభ్రత ఉండాలని మాట్లాడడం జరిగింది.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలోఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమం





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఉదయం మున్సిపల్ ఆఫీస్ దగ్గర రక్తదానం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం ఇవ్వడం జరిగినది ఇప్పటికీ 28సార్లు రక్తదానం ఇచ్చినందుకు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ప్రశంస పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బండారు ఆనంద్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** స్వర్గీయ ఎన్టీ రామారావు పేదలకు ఒక రూపాయి బియ్యం అందించిన గొప్ప మహా వ్యక్తి అలా అనేక సంక్షేమ పథకాలకు ఆధ్యాయుడు కూడా ఈయనే రాయలసీమకు సుభిక్షం చేయాలని ఉద్దేశంతోనే అందరిని సుజల స్రవంతి కార్యక్రమం అంకురార్పణ చేసింది కూడా రామారావు గారే తెలుగుదేశం తెలుగు గంగా ద్వారా చెన్నై పట్టణానికి తాగునీరు కూడా ఇచ్చారు స్వర్గీయ ఎన్టీఆర్ దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చేంతవరకు టిడిపి కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏ డి సి సి బ్యాంక్ అధ్యక్షులు సరపుటి సూర్యనారాయణ, అనంతపురం కమ్మ సంఘం అధ్యక్షులు ఎం నాగన్న, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు ,ఏపీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సుబ్రహ్మణ్యం, జయరాం నాయుడు ,మాజీ మేయర్ ఏపీ రాష్ట్ర కార్యదర్శిల తలారి ఆదినారాయణ, బుట్టా బుగ్గయ్య చౌదరి, రామలింగారెడ్డి ,టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళి ,దేవుళ్ల మురళి, ఏపీ క్రిస్టల్ అధ్యక్షులు ఈట స్వామి దాస్, ఏపీ గాండ్ల సాధికార సమితి అధ్యక్షురాలు విశాలాక్షి, జిల్లా కమిటీ సభ్యులు సరిపుటి రమణ, తెలుగు మహిళనాయకురాలుస్వప్న ,పల్లవి ,విజయ్ శ్రీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తల్లికి వందనం పథకానికి మంగళం

- విద్యార్థుల తల్లిదండ్రులకు తప్పని ఇక్కట్లు
- పథకాల అమలుకోసం ప్రజల ఎదురు చూపులు
- హామీలే తప్ప ఆచరణలో లేని సూపర్ సిక్స్
- ఇచ్చిన ప్రతీ హామీని తుంగలోకి తొక్కిన కూటమి సర్కార్
- వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు



**పొందూరు , జనవరి 18 :** ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకుడదనే దృఢ సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమ్మవడి పథకాన్ని విద్యార్థులకు చేరువ చేస్తే కూటమి ప్రభుత్వం ఈ పథకానికి తల్లికి వందనం పేరుతో మంగళం పాడిందని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు విమర్శించారు. పొందూరు మండల కేంద్రంలో శనివారం నాడు ఆయన మీడియా తో మాట్లాడారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కార్ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. పథకాలకు పేర్లు ప్రకటించడమే తప్ప అమలు చేసే దాఖలాలు ఇప్పటికీ కనిపించడం లేదని ధ్వజమెత్తారు. గత వైసిపి ప్రభుత్వంలో పథకాల అమలుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వ పథకాల అమలుకు మధ్య వ్యత్యాస్యాన్ని ప్రజలు గమనించారని తెలిపారు. అధికారం చేపట్టి ఎనిమిది నెలలు అవుతున్నా ఇప్పటికీ ఉచిత గ్యాస్ కనెక్షన్,ఫించన్లు మినహా మిగిలిన అన్ని హామీలకు సంబంధించి కూటమి సర్కార్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఒకటి నుండి ఇంటర్ వరకు గత వైకాపా ప్రభుత్వం ఏడాదికి రూ. 15 వేలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం వైకాపా పథకాలను కాపీ కొట్టినప్పటికి అమలు లో మాత్రం వెనుకంజలో ఉందన్నారు. తాము అధికారంలోకి వస్తే కుటుంబంలో ఉన్న ప్రతీ విద్యార్థికి రూ. 15 వేలు అందజేస్తామని ప్రగల్భాలు పలకడమే కాని ఎటువంటి చర్యలు ఇప్పటికీ తీసుకోకపోవడం కూటమి అసమర్ధ పాలనను నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన తల్లికి వందనం పథకం గురించి పట్టించుకోవడం లేదన్నారు. అకడమిక్ ఇయర్ పూర్తి కావస్తున్నా ఇంకెప్పుడు తల్లికి వందనాన్ని విద్యార్థులకు చేరువ చేస్తారని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడం తో ప్రవేట్ పాఠశాలలో ఫీజులు చెల్లించలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైకాపా ఐదేళ్ల పాలనలో ప్రతీ ఏడాది సమయానికి అమ్మవడి అందడంతో ఫీజుల చెల్లింపులకు ఇబ్బందులు ఉండేవి కావన్నారు. బూటకపు హామీలను నమ్మి అధికారం కట్టబెట్టిన ప్రజలు నేడు పథకాల అమలుకు ఎదురుచూస్తుండటం విచారకరమని పేర్కొన్నారు. యూపీ పాఠశాల విలీనాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ విలీన ప్రక్రియ వల్ల పేద విద్యార్థులకు,బాలికలకు చదువు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని , ఉన్నత పాఠశాలల్లో కూడా డ్రాపౌట్స్ పెరుగుతాయన్నారు. తద్వారా విద్యకు దూరమై ఎంతోమంది బాల కార్మికులుగా మారే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. ఇంజనీరింగ్ , డిగ్రీ , పీజీ , ఎంసిఏ, ఎంబిఏ వంటి ఉన్నత కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లిస్తామని చెప్పిన హామీ జాడేలేదని విమర్శించారు. దీంతో కాలేజీ లలో ఫీజుల చెల్లించుకోలేక ఎంతో మంది విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. 19 ఏళ్ల నుండి 50 ఏళ్ల మహిళలకు ప్రతీ నెల రూ. 1500 , నిరుద్యోగ యువతకు రూ. 3000 ఇస్తామన్న హామీలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లో లు గు కాంతా రావు , మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , పి. ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి , ఉప ఎంపీపీ ప్రతినిధి వండాన సూరపు నాయుడు , వైసిపి ఎంపిటిసిలు , సర్పంచులు , వివిధ హోదాల్లో గల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.


## యన్ టి ఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం, రోగులకు పండ్ల పంపిణీ.



**పాలకొల్లు.జనవరి 18. ప్రజాజ్యోతి (కొట్టి రామం ).** తెలుగుదేశం వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి లోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం లో ముఖ్యమంత్రి యన్ టి రామారావు పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. నటసార్వభౌమునిగా వెండితెర పైన, పేదల పాలిటి పెన్నిధిగా రాజకీయ రంగంలోనూ ఎన్టీఆర్ చిరస్మరణీయంగా నిలిచి ఉంటారన్నారు. ప్రస్తుత టీడీపీ జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం గా ముందుకు సాగుతున్నదని అంగర పేర్కొన్నారు. నియోజవర్గ టిడిపి నాయకులు నియోజకవర్గ టిడిపి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు పెచ్చెట్టి బాబు కర్నేని రోజారమణి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు కర్నేని గౌరు నాయుడు పీతల శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు అన్నదానం





**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ ప్రసాద్** ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన అన్నవరం తెలుగుదేశం నాయకులు కాకినాడ జిల్లా అన్నవరం గ్రామం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ నందు గల స్వర్గీయ నందమూరి తారక రామారావువిగ్రహం వద్ద మండల నాయకులు గ్రామ నాయకులు స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు ఘనంగా నివాళ్లు అర్పించారు సీనియర్ నాయకులు బద్ది రామారావు పర్వత సురేష్ వెన్న శివ ఉల్లి వీర బద్దరరావు మాట్లాడుతు పేదల పాలిట దేవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన నందమూరి తారక రామారావు అని కొనియాడారు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి సత్తిబాబు మెరపల నరసయ్య వీర్ల సూరిబాబు రజాల చిట్టిబాబు పలివెల సతీష్ మద్దు వీరబాబు తదితర నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు అనంతరం పేదలకు దుప్పట్లు చేశారు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# యువశక్తి కంప్యూటర్ శిక్షణతోనే ఉన్నంత స్థాయికి చేరుకున్న ఆకాష్

**యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న తో మర్యాద పూర్వక భేటీ**



గుంతకల్లు జనవరి 18 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థలోని శిక్షణ పొంది ఉన్నంత స్థాయికి చేరుకున్నానని పూర్వ విద్యార్థి ఆకాష్ తెలిపారు. శనివారం యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న ను ఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థి ఆకాష్ మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 13 సంవత్సరాల క్రితం ఇదే ఇన్స్టిట్యూట్ లో కంప్యూటర్ శిక్షణ ను పూర్తి చేసుకుని ప్రస్తుతం హైదరాబాద్ లో ఇన్ఫోసిస్ కంపెనీ లో పని చేస్తున్నాను. అపుడు మాకు ఇన్స్టిట్యూట్ లో మీరు నేర్పిన కంప్యూటర్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్ , కమ్యూనికేషన్ స్కిల్స్ వలన ఈరోజు నేను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణమైన సంస్థ డైరెక్టర్ జయన్న కి మరియు సంస్థ కు ఎప్పటికీ రుణపడి ఉంటాను. అదేవిధంగా సుగుణాలలో మేటి,తన జ్ఞానాన్ని ఎప్పుడూ విద్యార్థుల వికాసం కోసం పాటు పడుతూ, ఎంతోమంది విద్యార్థులు కు ఆర్థిక సహాయం అందిస్తూ వారి హృదయాలలో శాశ్వత స్థానం పొందినారు. ఎంతో మంది నిరుద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ.. క్రమశిక్షణ ను నేర్పిన శిక్షకుడివి.. విచక్షణ చెప్పే దీక్షుకుడివి.. స్వార్థం లేని సంస్కారివి.. మేధస్సు ను పెంచే పెన్నిధివి....ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందిన సంస్థ డైరెక్టర్ జయన్న ని ఆదర్శంగా తీసుకుని నా వరకు ఏదైనా అవసరం ఉంటే విద్యార్థులకు మరియు సంస్థ కు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పూర్వ విద్యార్థి ఆకాష్ తెలిపారు. ఆకాష్ ఎంత పై స్థాయి కి ఎదిగినా చాలా సంవత్సరాలు తరువాత గుర్తు పెట్టుకొని వచ్చి కలసినందుకు సంస్థ డైరెక్టర్ జయన్న సంతోషం వ్యక్తం చేశారు.

# పశు ఆరోగ్య శిబిరాలు.సద్వినియోగం చేసుకోండి.. స్పెషల్ ఆఫీసర్ ఎం కరుణాకర్ రావు..



**పాతపట్నం జనవరి18, ప్రజా జ్యోతి న్యూస్..** ఈనెల 20వ తారీకు నుండి 31 వ తారీకు వరకు మండలా ల్లో పశు అరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు పాతపట్నం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు చెప్పారు. ప్రతి మండలంలో రోజుకు రెండు శిబిరాలు డాక్టర్ పర్యవేక్షణలో జరగనున్నట్లు చెప్పారు. ప్రతి టీం లో డాక్టర్,సహాయ సిబ్బంది ఉంటారని చెప్పారు. ఈ శిబిరాల్లో పెద్ద పశువులకు, దూడలకు ,గొర్రెలకు, మేకలకు డి వార్మింగ్ మందులు ఇవ్వనున్నట్లు మరియు గొర్రెల్లో, మేకల్లో మసూచికి , దేశివాళి కోళ్ళకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న ట్లు చెప్పారు .ఇవి కాకుండా అనారోగ్యం బారిన పడిన పశు వులకు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందజేయనున్నట్లు చెప్పారు. పాతపట్నం మండలంలో 20న ఆర్ ఎల్ పురం, పే దలోగిడి 21 రొంపివలస, సింగపురం 22 ఎ.ఎస్.కవిటి, గంగువాడ 23 పాతపట్నం ,24 బొడ్డుమర్రి, 25 తెంబూరు, 27 కొరసవాడ, 28 కాగువాడ, 29 బూ రగాం,30 చంగుడి 31 తిడ్డిమీ, సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మెలియాపుట్టి మండలంలో 20 న చాపర, గొప్పి లి, 21 మెలియాపుట్టి, భరణికోట ,22 కోసమాల, కరజాడ, 23 వసుంధర , చంపాపురం,24 పెద్ద పద్మాపురం, చీపురిపల్లి 25 ఇల్లయ్ పురం, గోకర్ణ పురం,27 దీనబంధుపురం గంగరాజుపురం సిరియాకండి, 28 శేఖరాపురం ,కేర శింగి,29 రామచంద్రపురం జన్ని బంధ ,30 బాణాపురం, 31 జాడుపల్లి సచివాలయాల పరిధిలో పశు ఆరోగ్య శిబిరాలు జరుగుతాయని చెప్పారు. ఈ శిబిరాలను పాడి రైతులు అందరూ వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ వారు కోరుతున్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొన్న శాసనసభ్యులు ఎంజీఆర్.



**పాతపట్నం జనవరి18, ప్రజా జ్యోతి న్యూస్..** ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామాలు కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. మండలంలో పాతపట్నం మేజర్ పంచాయతీలో సబ్ ట్రెజరీ దగ్గర నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి ,దానిలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని, మరియు గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలని ,ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని కోరారు. ప్రతి పంచాయతీలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు తాసిల్దార్ కిరణ్ కుమార్ ఎంపీడీవో చంద్రకుమారి, ఈ.ఓ.పి.ఆర్డి వెంకట్రావు, ఏపీవో సురేష్, సర్పంచ్ ప్రతినిధి జోగారావు మరియు మండల స్థాయి అధికారులు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న స్వామి సన్నిధిలో వెండి రథోత్సవం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం - కసాపురంలొ శనివారం సందర్భంగా వెండి రథోత్సవం నిర్వహించి భక్తాదులతో వెండి రతాన్నిలాగి గుడి చుట్టూ ప్రదక్షిణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు , భక్తులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎంజిఆర్..



**పాతపట్నం జనవరి18, ప్రజా జ్యోతి న్యూస్.** సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్.. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు,విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, జోహార్ అన్న ఎన్టీఆర్ నినాదాలతో మహనీయుడిని స్మరించుకున్న అనంతరం ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సామాజిక ఉద్యమ నిర్మాత ఎన్టీఆర్ అని అలాగే సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నిజాయితీగల నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని కొనియాడారు కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

## అన్నవరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ ప్రసాద్** అన్నవరంలో ఘనంగా స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా స్థానిక పంచాయతీ సిబ్బంది మరియు కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా గ్రామములో ఉన్న రోడ్లను శుభ్రపరుస్తూ డ్రైనేజీల క్లీన్ చేస్తూ పరిసరాలు శుభ్రంగా ఉండాలని కోరారు చెత్త చెదారం నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో శంఖవరం మండల ప్రజా పరిషత్ అధికారి గ్రామ సర్పంచ్ శెట్టి బత్తుల కుమార్ రాజా బొమ్మిడి సత్తిబాబు, రాజాల చిట్టిబాబు, పలివెల సతీష్, వీర్ల సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి వాడరేవు చక్రవర్తి మరియు గ్రామ ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆటోడ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

డ్రైవర్ల కంటి చూపు పై ప్రత్యేక శ్రద్ధ

వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్య లేకుండా చూసుకోవాలి

సబ్ ఇన్స్పెక్టర్ సత్యన్నారాయణ

**పొందూరు , జనవరి 18 :** వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్య లేకుండా చూసుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ సత్యన్నారాయణ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రాథమిక కంటి పరీక్షా కేంద్రం వద్ద ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కంటి చూపు సరిగ్గా లేకపోయినా ,కళ్ళు మసక గా ఉన్న వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని అన్నారు. చాలా మంది డ్రైవర్లు ఈ విషయాన్ని పట్టించుకోక కంటి పరీక్షలు చేయించుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.




## తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్న ప్రజా నాయకుడు ఎన్టీఆర్ టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్

**గుంతకల్లు జనవరి 18 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్న ప్రజా నాయకుడు నందమూరి తారకరామారావు అని టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ టిడిపి నాయకులు,కార్యకర్తల తో కలిసి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు తప్పించారు.అనంతరం వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరలైన కూడు.. గుడ్డ.. నీడ ఉండాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన దేశంలోనే మొదటి నాయకుడు ఈయనే ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టిన నాయకుడు కూడా ఎన్టీయార్ గారే, ఈ పక్కా ఇళ్ల నిర్మాణం దేశంలోనే మొట్ట మొదటిసారిగా ప్రవేశపెట్టింది కూడా ఎన్టీయార్ అని పేదలకు రూపాయికే తెల్ల బియ్యం అందించిన నాయకుడు కూడా ఎన్టీయార్ గారే,ఇలా అనేక సంక్షేమ పథకాలకు ఆద్యుడు కూడా ఈయనే.రాయలసీమకు సుభిక్షం చేయాలనే ఉద్దేశ్యంతోనే హంద్రి-నీవా సుజల ప్రవంతి కార్యక్రమం అంకురార్పణ చేసింది కూడా రామారావు గారే, తెలుగు గంగ ద్వారా చెన్నై పట్టణానికి తాగునీరు కూడా ఇచ్చారు. స్వర్గీయ ఎన్టీయార్ కి దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చేవరకు టిడిపి కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏడిసిసి బ్యాంక్ అధ్యక్షులు సరిపుటి సూర్యనారాయణ, అనంతపురము కమ్మ సంఘం అధ్యక్షులు



ఎం. నాగన్న, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, ఏపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఎద్దులపల్లి సుబ్రమణ్యం, కె. జయరాం నాయుడు, మాజీ మేయర్ స్వరూప, ఏపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బట్టా బుగ్గయ్య చౌదరి, రామలింగారెడ్డిబీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ జెఎల్ మురళి, దేవళ్ళ మురళి, ఏపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటే స్వామిదాస్, ఏపి గాండ్ల సాధికార సమితి అధ్యక్షురాలు గాండ్ల విశాలాక్షి, జిల్లా కమిటీ సభ్యులు సరిపూటి రమణ, పి. కృష్ణకుమార్, నారాయణ స్వామి యాదవ్, అనంతపురము జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సాలార్ భాష, డిష్ ప్రకాష్, మున్వర్, తెలుగుమహిళ నాయకురాళ్ళు స్వప్న, బల్లా పల్లవి, విజయశ్రీ రెడ్డి, సంగా తేజస్విని, నాయుడమ్మ, పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లలవలస లో స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్

**పొందూరు ,జనవరి 18:** పొందూరు మండలం పిల్లలవలస గ్రామంలో స్థానిక సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ నెల 3 వ శనివారం ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం ,పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం దిశగా స్వచ్ఛంద్ర ప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎటువంటి రోగాలు దరిచేరవని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.




## తుర్కపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**గుంతకల్ల టౌన్ ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో ప్రతి నెలా 3వ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అందులో భాగంగానే నేడు శనివారం తురుకుపల్లి గ్రామంలో ఉదయ %శీ% గ్రామంలోని సచివాలయం నుండి ప్రైమరీ పాఠశాల వరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆంధ్రుల ఆరాధ్య దైవం,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి తుర్కపల్లి టిడిపి నాయకులు శ్రీరాములు, లక్ష్మన్న ,పరమేష్ తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది,అనంతరం తుర్కపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, సచివాలయం సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు

## విశ్వ మానవ వేదిక మల్లుల సురేష్ కు మాతృవియోగం.

**పాలకొల్లు .జనవరి 18.. ప్రజా జ్యోతి.( కొట్టి రామం ).** పాలకొల్లు,ఆచంట నియోజకవర్గాలలో పలు సేవా కార్యక్రమాలు సామాజిక చైతన్య కార్యక్రమాలు అందిస్తున్న విశ్వ మానవ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పాత్రికేయుడు మల్లుల సురేష్ కు మాతృవియోగం కలిగింది. పోడూరు మండలం వేడంగి లో నివాసముంటున్న మల్లుల సురేష్ తల్లి మల్లుల జయలక్ష్మి ( 58) శనివారం వ ఆకస్మికంగా అస్వస్థత గురై పాలకొల్లు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతి చెందిన జయలక్ష్మికి విశ్వ మానవ వేదిక సురేష్ పెద్ద కుమారుడు గాగ మరొక కుమారుడు ఇద్దరు కుమార్తెలు భర్త ఉన్నారు మల్లుల జయలక్ష్మి మృతి పట్ల వేడంగి గ్రామ సర్పంచ్ చెల్లబోయిన పద్మ పార్వతి శారద ఎంపిటిసి యర్రంశెట్టి వెంకట నరసింహారావు టిడిపి నాయకులు కొండేటి ప్రసాద్ బొలిశెట్టి మంగయ్య నాయుడు బాలం పురుషోత్తం జక్కంశెట్టి వీరబ్రహ్మం జనసేన నాయకులు బొలిశెట్టి నాగ రమేష్ కొత్రకూటి హరి బిజెపి నాయకులు యర్రంశెట్టి పద్మారావు చెల్లబోయిన మురళికృష్ణ హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు యినుకొండ రంగారావు తదితరులు తమ సంతాపాన్ని తెలిపారు.



## నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి



**చెరుకుపల్లి (ప్రజా జ్యోతి)** స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి ని పురస్కరించుకొని చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారికి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం ఆర్ కె . టిడిపి మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ దివి రాంబాబు టిడిపి టౌన్ అధ్యక్షులు నాగుల పున్నారావు చుక్కా కోటయ్య పెదపల్లి లీలా కృష్ణ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు

## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న డా సలాన శరత్.





**పాతపట్నం జనవరి 18, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్క కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు మరియు చాపర సచివాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పాతపట్నం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్, మెలియాపుట్టి మండల స్పెషల్ ఆఫీసర్ లింగాల మధుబాబు,ఎమ్మార్వో పాపారావు,ఎండిఓ పండా, ఎంఈఓ దేవేంద్ర, ఏపీ ఓ రవి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, చాపర పి హెచ్ సి వైద్యురాలు డాక్టర్ ఎం పావని పాల్గొన్నారు..

## స్వచ్ఛంధ్రప్రదేశ్ అందరి లక్ష్యం కావాలి

టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ



**పొందూరు , జనవరి 18 :** స్వచ్ఛంధ్రప్రదేశ్ అనేది ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో ఎంపిడిఓ మీసాల మన్మథ రావు ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల , హాస్పిటల్ వేతన దారులు , పంచాయతీ సిబ్బంది తి జంగిల్ క్లియరెన్స్ ,మానవహారం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిగిలపల్లి రామ్మోహన్ , అనకాపల్లి చిన రంగ మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాల్లో కల్లా నెంబర్ 1 గా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మన ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యం తో పాటు తోటి వారి ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,ఎ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము ,మేజర్ పంచాయతీ సర్పంచ్ రే గిడి లక్ష్మి , ఈ. ఓ మోహన్ బాబు , ఏ.%శీ% బీబీ మిశ్రా, ఏపి.ఎం లు ఆర్ మూర్తి , గురుగుబెల్లి శ్యామల రావు , ఎం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు , వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు టిడిపి నాయకులు





**గుంతకల్లు జనవరి 18 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రావు 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రక్తదానం మరియు వివిధ కార్యక్రమాల ను నిర్వహణలో గుంతకల్లు నియోజకవర్గం నుండి తెలుగుదేశం నాయకులు ఎన్ లాల్ స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ మాదిగ,జనసేన పార్టీ నాయకులు కొమ్ము బన్నీ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాదిగ, పాల్గొనడం జరిగింది.అలాగే ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో కూడా పాల్గొనడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు మొట్టమొదట మద్దతు తెలిపి తన సహాయం అందించినది కూడా ఎన్టీఆర్ రామారావు అని త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నాయకత్వంలో ఆయన ఆశ ఫలించబోతున్నది గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ దళితులకు కూడా నామినేటట్టు పదవులలో అవకాశం ఇవ్వాలి అని లిఖితపూర్వకంగా పార్టీ అధిష్టానానికి లెటర్ పంపడం జరిగింది.నాయకత్వంలో దళితులకు రాబోయే నామినేటెడ్ పదవులలో మరిన్ని అవకాశాలు రావాలని ఎమ్మెల్యే జయరామ్ పంపిన లెటర్ ను పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

## జనసేన నాయకురాలు కాంతి శ్రీ కన్నుమూత

అంత్యక్రియల్లో పాల్గొన్న ఆమదాలవలస నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పేడాడ రామ్మోహన్



**ఎచ్చెర్ల , జనవరి 18 :** ఎచ్చెర్ల నియోజవర్గం జనసేన నాయకురాలు కాంతి శ్రీ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అనారోగ్యం కారణంగా ప్రవేట్ ఆసుపత్రి లో చేరిన ఆమె తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన ఆమదాలవలస నియోజకవర్గం జనసేన ఇంచార్జి పే డా డ రామ్మోహన్ వారి స్వగృహానికి చేరుకుని విశ్వక్ సేన్ ను , వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించి , కాంతి శ్రీ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల సమాఖ్య బలోపేతమే లక్ష్యం
# ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ




**గుంతకల్లు జనవరి 18 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) ను బలోపేతం చేయడంలో భాగంగా అన్ని జిల్లాల పర్యటనలు చేస్తున్నామని ఆ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ అన్నారు. శనివారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్ లో ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన జరిగిన ఎం ఈ ఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాలకు అండగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య నిలుస్తుందని అన్నారు. త్వరలోనే ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా మాదిగ ఉపకులాలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లలో న్యాయం జరుగుతుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తారని నమ్మకం ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు,30 ఏళ్లుగా ఈ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న కార్యకర్తలకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలితం అంకితం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అడ్డుకోకుండా మాలలు మాదిగలకు సహకరించాల్సి న అవసరం ఉందని అన్నారు.ఉమ్మడి రిజర్వేషన్లను ఏ కులం జనాభా ఎంత ఉంటే అంత వాటా పంచుకోవడానికి అడ్డంకులు కనిపించడం న్యాయం కాదని అన్నారు. ఇప్పటికైనా మాలలు సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ సమర్థించా లని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గారి గంగాధర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు రంగయ్య, రవిశంకర్, రాష్ట్ర గౌరవ సలహాదారుడు డాక్టర్ న్యామద్దల నరసింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. హనుమంత రావు, ఉలవల నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నగేష్, ప్రధాన కార్యదర్శి అశోక్, అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి పుల్లన్న, ఉపాధ్యక్షులు వై.రామన్న, సి.నాగరాజు, కిష్టప్ప, నాగేంద్ర, జిల్లా గౌరవ సలహాదారు కృష్ణమూర్తి, అనంతపురం నగర అధ్యక్షులు నాగభూషణం, తాడిపత్రి అధ్యక్షులు శ్రీహరి, కళ్యాణదుర్గం అధ్యక్షులు ఎర్రిస్వామి, ఉరవకొండ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ, కుంటేమ్మ వార్షిక తిరునాళ్ల జయప్రదం చెయ్యండి



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి, జనవరి 18:పామిడి పట్టణంలోని కొండూరు రోడ్డు లో వెలిసిన అంకాళమ్మ, కుంటేమ్మ 17వ వార్షిక తిరునాళ్ల ఈ నెల 20నుండీ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు పూజారి నాగన్న,ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. 20వతేది ఉదయం 7.30కు అభిషేక పూజలు, అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్నం అన్నదానం 3గంటల నుండీ అమ్మవార్ల గ్రామోత్సవం తిరునాళ్ల సందర్భంగా 21న ఉదయం విశేష అభిషేక పూజలు, అలంకరణ ప్రత్యేక పూజలు అనంతరం రాతి దూలం ఎద్దులచే లాగు పోటీలు పాలపల్ల విభాగంలో నిర్వహిస్తారు. వాటికి వరుసగా 30,20,15,10,5,3,వేల రూపాయలు నగదు బహుమానం అందిస్తారు. 22న న్యూ కేటగిరీ ఎద్దుల పందెం నిర్వహిస్తారు.రూపాయలు 50,40,30,20,10, 5వంతున వరుస స్థానాలకు నగదు బహుమతులు ఇస్తారు. రెండు రోజులు మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు

## గుంతకల్ మండల కేంద్రంలో సామాజిక తనిఖీ

అవినీతి సొమ్ము రికవరీ లక్ష చిల్లర, వారికి ఫైన్ 95వేలు



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :** గుంతకల్లు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత వారం రోజులకు నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి జరిగిన సర్వేలో బయటపడిన అవినీతి సొమ్ము. శనివారం మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఉపాధి పనులు వలస కూలీలు పోకుండా కల్పించి భూగర్భ జలాలను సంబంధించిన. మట్టికట్లు, ఫారం పండ్లు, చెట్లు పెంపకం తదితర ప్రభుత్వ ఆదేశాల అనుసారం పనులు కూలీలతో సక్రమంగా నిర్వహించారు. అయితే కొంతమేర మెట్లు కూలీలను తప్పుదోవ పట్టిస్తూ అవినీతికి పాల్పడాలని మా దృష్టికి వచ్చింది. ఈ సామాజిక తనిఖీలు 2023 - 24 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆర్ ఆర్ య1లక్ష 3వేల 47 రూపాయలు అవినీతి జరిగిందని అందుకు గాను సామాజిక తనిఖీ సిబ్బంది వారికి 95,000 రాజినామా విధించారు. ఈ కార్యక్రమంలో పిడి సలీం భాష ,అడిషన్ పిడి సుధాకర్ రెడ్డి ,డి వి వివో రమణారెడ్డి ,అంబుర్షన్ శివారెడ్డి, స్థానిక ఎంపీడీవో శ్రీకాంత్ చౌదరి , ఏపీవో కృష్ణమూర్తి , ఉపాధి హామీ సిబ్బంది ,అధికారులు ప్రభాకర్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది , ఎంపీపీ మాధవి, సర్పంచులు ,ఎంపీటీసీలు సామాజిక తనిఖీ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు కార్యాలయాలే దేవాలయాలు
## ఎక్సైజ్ సి ఐ మద్దాల శ్రీనివాస్.



**పాలకొల్లు జనవరి 18 ప్రజాజ్యోతి న్యూస్ :** ఉద్యోగులకు తాము పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలే దేవాలయాలుతో సమానమని పాలకొల్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 2, 2014లో ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం పాలకొల్లు ఎక్సేంజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని సీఐ మద్దాల శ్రీనివాస్ తన కార్యాలయం సిబ్బందితో కలసి స్వయంగా తన స్వహస్తాలతో కార్యాలయం మొత్తాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛభారత్ గురించి కార్యాలయం సిబ్బందితో కలసి నేను పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిఐ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఎటువంటి భారతదేశాన్ని చూడాలని కలలు కన్నారో అది ఒక్క స్వాతంత్ర్య రాజకీయ భారతమే కాకుండా పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారని అన్నారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో నేడు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే పెద్దల మాట మనం అశ్రద్ధ చేయటం వల్ల గ్రామాలు నగరాలు కార్యాలయాలు వైద్యశాలలు చెత్తాచెదారాలతో నిండిపోతున్నాయని దీనిని అరికట్టేందుకే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయాన్ని దేవాలయాలుగా భావించి శుభ్రం చేయాలని అన్నారు. అంతేకాకుండా భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొప్ప పథకాలలో స్వచ్ఛభారత్ అభిహాన్ ఒక గొప్ప విప్లమాతక మార్పులు తెచ్చిందని సీఐ మద్దాల శ్రీనివాస్ తెలియజేశారు.

## కల్లూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం






**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** గార్లదిన్నె మండలం కల్లూరు లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ను కల్లూరు పంచాయతీ కార్యదర్శి మహేశ్వర రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ అక్షింతల ప్రశాంతి ఆధ్వర్యంలో సంజీవరెడ్డి సర్కిల్లో మానవహారం గా నిలబడి ప్రజలతో అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ లో భాగంగా పంచాయతీలో తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రత మీద అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టీ యుసి అధికార ప్రతినిధి బాబయ్య,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ షెక్షావలి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల, పంచాయతీ గ్రామ ప్రజలు, అశోక్,కుళ్ళయప్ప,శంకర్,ఇస్మాయిల్ తధితరులుపాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికులకు ఆదరణ
## పనిముట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు
## ఈడిగ గౌడ సంఘం వినతి



**అనంతపురం జనవరి 18 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** అనంతపురం అర్బన్ ఈడిగ గౌడ శెట్టిబలిజ శ్రీశయన యాత కులం నగర అధ్యక్షులు గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికుల సమస్యలు కొత్త లైసెన్స్ లో మంజూరి కార్మికుల ఐడి కార్డు కార్డు ఉన్న కార్మికుడికి ఆదరణ పనిముట్లు టూ వీలర్ ఉచితంగా ఇవ్వాలి, ఈత తాటి ఖర్జూరం మొక్కలు ఉచితంగా సొసైటీకి అందజేయాలి, ప్రమాదవశా స్తూ మరణిస్తే 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి అని ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే సమానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, లాలెప్ప గౌడ్ గోపాల్ గౌడ్ సూరిబాబు గౌడ్ శ్రీరాములు గౌడ్ వెంకటేష్ గౌడ్ నారాయణ స్వామి గౌడ్ గంగాధర్ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ రవి గౌడ్ నాగభూషణ గౌడ్ తరుణ్ గౌడ్ జగదీష్ గౌడ్ ఆదినారాయణ గౌడ్ రమేష్ గౌడ్ గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ శిల్పి, ఆర్టిస్ట్ ఉమామహేశ్వరరావు
## అభినందించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.




**పాతపట్నం జనవరి18, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నందమూరి తారక రామారావు శిల్పాన్ని అద్భుతంగా తయారుచేసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యానికి అందించిన ప్రముఖ చిత్రకారుడు,శిల్పి ఉమా మహేశ్వరరావు ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అభినందిస్తూ అద్భుతంగా మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రుల ఆరాధ్య నటుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని చక్కగా తీర్చి దిద్దిన ఆయనను దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ మరియు ఉచిత మెగా వైద్య శిబిరం..

నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీచేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్...

రక్త దానం చేయండి ప్రాణదాతలు కండి అన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు...

203 యూనిట్లు అందించిన తెలుగు తమ్ముళ్లు..





**పాతపట్నం జనవరి18, ప్రజా జ్యోతి న్యూస్..** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీ"శే నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా, పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో పాతపట్నం కార్యాలయంలో "ఎన్టీఆర్ వర్ధంతి" వేడుకలు మరియు "లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" (మహా రక్తదాన) కార్యక్రమం, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు పండ్లు,దుప్పట్లు పంపిణి చేసారు.లెజెండరి బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో సుమారు 203 యూనిట్స్ డొనేట్ చేయడం జరిగింది.ఈ వర్ధంతి వేడుకలల్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు ఈ మహా రక్తదాన కార్యక్రమంలో పాల్గోని, రక్తదానం చేసి అన్న ఎన్టీఆర్ కు ఘణమైన నివాళులు అర్పిచారు..

## గుత్తి బస్టాండ్ సీసీ కెమెరాలను ప్రారంభించిన శ్రీ గుమ్మనూరు నారాయణ ఎస్సై సురేష్



**జనవరి 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మునూరు నారాయణ గుత్తి ఎస్సై సురేష్ సార్ గుత్తి బస్టాండ్ నందు నూతన సీసీ కెమెరాలను ప్రారంభించారు ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ బస్టాండ్ లో చోరీలు ఎక్కువ జరగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతుండడంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ప్రారంభించడం జరిగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు...

### శ్రీ శ్రీ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి 29 వ తేదీ వర్ధంతి ఈ కార్యక్రమంలో

# పాల్గొన్న శ్రీ గుమ్మనూరు నారాయణ టిడిపి నాయకులు





**జనవరి 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** తెలుగు వారి ఆత్మ గౌరవ ప్రతీక తెలుగు సంస్కృతి కీర్తి పతాక విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన ప్రజా నాయకుడు తెలుగువారి కోసం అవతరించిన కారణజన్ముడు శ్రీ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి 29 వర్ధంతి సందర్భంగా గుత్తి పట్టణం నందు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు నటవిఖ్యాతి నటసార్వభౌముడు మాజీ ముఖ్య మంత్రివర్యులు నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతిసందర్భంగా వారికి నివాళులర్పిస్తూ వారి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిన రెండు రూపాయల కిలో బియ్యం పేద వాళ్ళకి కూడ గుడ్డ బీసీ ఎస్టీ ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించి ఎంతో మందిని ఒక రాజకీయ భవిష్యత్తుని కల్పించిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని తెలిపారు అదేవిధంగా ఏం కే చౌదరి చికెన్ సీన తెలుగుదేశం పార్టీ లక్ష రూపాయల సభ్యత్వాన్ని చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు...

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం బాపట్ల పట్టణ ఏరియా వైద్యశాలలో రోగుల వార్డులలో పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం అని పేర్కొన్నారు తెలుగువాడి విశ్వరూపం వెండితెరపై రారాజుగా వెలుగొందట మీ కాకుండా రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారని తెలిపారు తెలుగుదనానికి ప్రతిరూపంగా తెలుగుజాతి ఆత్మగౌరవం సామాజిక న్యాయం ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని చెప్పారు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది అని చెప్పారు స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని నివాళు లర్పించడం సంతోషం అన్నారు సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం అని నిరూపించిన మహనీయులని తెలిపారు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకోవటమే కాకుండా ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని ఎమ్మెల్యే చెప్పారు తెలుగు జాతిని కాపాడేందుకు కంకణబద్ధులై ఉన్నామని చెప్పారు కోట్లాది హృదయాల్లో కొలువైన నందమూరి తారక రామారావు నాకు నిత్యస్ఫూర్తి అని పేర్కొన్నారు తన నటన కౌశల్యంతో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగా ఘనత సాధించింది ఎన్టీఆర్ అని తెలిపారు నటుడిగా తనని ఆదరించిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ని స్థాపించి రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా కేవలం 8 నెలల్లో అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేపట్టారు మహిళాలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించి వారికి ఆర్థిక సామాజిక గౌరవం కల్పించి మహిళ సంక్షేమం కొరకు విశేష కృషి చేసారు 2 రూపాయలకి కిలో బియ్యం రేషన్ వ్యవస్థ ను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నా రాయణ టిడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు రాష్ట్ర తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపిపి మానం విజేత తోట నారాయణ మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,పల్లం సరోజిని దగ్గుమల్లి రాణి కాగిత నాగభూషణకుమారి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ - ఎమ్మెల్యే - బావుడా చైర్మన్




బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనె లక్ష్యంతో ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లా కేంద్రమైన బాపట్లలో శనివారం రాజీవ్ గాంధీ కాలనీ 3వ వార్డ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు కలిసి జెండా ఊపి ప్రారంభించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం పట్టణాల్లో పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టాలని పిలుపునిచ్చారు ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లా మైదుకూరు పట్టణంలో ప్రారంభించారని తెలిపారు ప్రతి వార్డు గ్రామం పట్టణం జిల్లాలో పరిశుభ్రతను ఎలా పాటించాలి అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని చెప్పారు మన ఇంట్లో ఉండే చెత్తను మూడు రకాలుగా విడగొట్టి తడి పొడి ప్రమాదకరమైన చెత్తను వాటిని విడివిడిగా చేయాలని సూచించారు తడి చెత్త కుళ్ళిపోయి ఎరువుగా మారుతుంది ఇది రైతులకు మన పెరట్లోని చెట్లకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు పొడి చెత్త కుళ్లే స్వభావం లేదు కాబట్టి వీటిని మన ఇంటి దగ్గర వచ్చే పారిశుధ్య కార్మికులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు ఈ మూడు రకాల చెత్తను పంచాయతీలలో పంచాయతీరాజ్ పట్టణాల్లో మున్సిపాలిటీలు సేకరిస్తారని చెప్పారు ప్రతి ఇంటికి ఒక ఆర్ ఎఫ్ ఐ డి ని ఏర్పాటు చేసి ప్రతిరోజు దాన్ని స్కాన్ చేసి మీరు ఎన్ని బకెట్ల చెత్తని ఇస్తున్నారో లెక్కిస్తుందన్నారు వారికి కొన్ని పాయింట్లు ఇస్తారని తెలిపారు ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు అందజేస్తామని చెప్పారు ప్రజలందరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శుభ్రంగా ఉంచాలన్నారు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమాల నిర్వహణపై అధికార యంత్రాంగం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు అందరూ ప్లాస్టిక్ ఈరోజు నుండి వాడటం ఆపేసి జనపనార కాటన్ తో తయారు చేసిన వస్తువులను వాడాలని చెప్పారు శుభకార్యాలలో స్టీల్ గ్లాసులు స్టీల్ ప్లేట్లు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు

**ఎమ్మెల్యే**

బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టానికి ప్రతిఫలంగా మనమందరం ఆయన మార్గంలో నడవాలని తెలిపారు ప్రభుత్వ విధివిధానాల్లో భాగంగా ప్రజలందరూ బాగుండాలని పేర్కొన్నారు మున్సిపాలిటీ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని చెప్పారు ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి అందించే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు మన ఆరోగ్యం ఆనందం మన చేతుల్లోనే ఉందని తెలిపారు వీటన్నింటికీ మూలం పరిశుభ్రత అని చెప్పారు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు సమస్త జీవులు ప్రజలు సుఖ సంతోషాలతో ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా ఉండుటకు మన వంతు బాధ్యత నిర్వహించాలని పేర్కొన్నారు ఈ విధంగా చేస్తే మనం కలలు కంటున్నా స్వచ్ఛభారత్ స్వచ్ఛ బాపట్లని సాధించటం జరుగుతుందని తెలియజేశారు పరిసరాల పరిశుభ్రత కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను ఖర్చు చేస్తుందని సూచించారు మున్సిపల్ అధికారులు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని తెలిపారు

**బావుడా చైర్మన్**

బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం యొక్క బాధ్యత అని చెప్పారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య పరిస్థితులు బాగుంటాయని సూచించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక రకాలైన కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు ప్రభుత్వాలు ఎన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించిన ప్రజల భాగస్వామ్యం కావాలని తెలిపారు ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ కార్యక్రమం విజయవంతం కాదని చెప్పారు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్తులై స్వచ్ఛ బాపట్ల ను ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా ముందుకు సగాలని తెలియజేశారు అనంతరం జిల్లా కలెక్టర్ బాపట్ల ఎమ్మెల్యే అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కలసి ప్రజలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తాసిల్దార్ సలీమా రెడ్ క్రాస్ నారాయణభట్టు మున్సిపల్ ఢిల్లీ లక్ష్మీనారాయణ ఏఈ శ్రీనివాసరావు శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ శ్రీనివాసరావు మెప్మా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు


## లాభర క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు 40,000/- వేల రూపాయలు నగదు బహుమతులు అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**పాతపట్నం జనవరి 18, ప్రజా జ్యోతి న్యూస్..** యువత చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలి.. టోర్నిలో గెలుపొందిన జట్లకు మెమొంటోలు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్.. పాతపట్నం మండలం,లాభర గ్రామంలో శ్రీరామ్ రమణ, మాధవరావు,లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కు ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు 40 వేల రూపాయలు నగదు బహుమతి అందించిన పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు 48జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో ప్రథమ స్థానంలో లాభర జట్టు రెండవ స్థానంలో పాతపట్నం జట్లు నిలిచాయి,ప్రథమ స్థానంలో నిలిచిన లాభర జట్టుకు 25,000/- రూపాయలతో పాటుగా మెమోంటోలు అలాగే రెండవ స్థానంలో నిలిచిన పాతపట్నం జట్టుకు 15,000/- రూపాయలు, మేమేంటోలను అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ యువత ఉన్నత లక్ష్యాలను అలవర్చుకుని చదువుతో పాటుగా క్రీడలలోనూ రాణించాలని అలాగే ప్రతీ ఒక్కరూ కుడా క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్ లో పాల్గొన్నందుకు 48 జట్టులకి అభినందించారు కార్యక్రమంలో శ్రీరామ్ రమణ, మాధవరావు,అశోక్,డాక్టర్ కొండాల చక్రపతి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ గుమ్మనూరు నారాయణ పెద్దన్నకి ఆర్థిక సహాయం





**జనవరి 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** గుత్తి మండలం ఈశ్వర పల్లి గ్రామానికి చెందిన పెద్దన్న వాము దొడ్డి నిన్నటి రోజున మంటల మండి కాలిపోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఈశ్వర పల్లి గ్రామానికి చేరుకుని కాలి ఉన్న వాము దొడ్డిని పరిశీలించి అదేవిధంగా గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుమ్మనూరు నారాయణ రైతు పెద్దన్న కి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అదేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఏ సహాయం కావాలన్నా గుమ్మనూరు కుటుంబం ఎల్లవేళలా తోడుగా అండగా ఉంటుందంటూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.... ఇట్లు రామరాజు పల్లి గుత్తి రిపోర్టర్ కృష్ణ ఆచారి

## షెడ్‌లను ప్రారంభించారు శ్రీ గుమ్మనూరు నారాయణ



**జనవరి 18 ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** గుత్తి మండలం జక్కలచెరువు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఎంపీడీవో ప్రభాకర్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గుమ్మనూరు నారాయణ జక్కలచెరువు గ్రామంలో నూతన పశువుల షెడ్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జక్కలచెరువు ప్రతాప్ సిన నారాయణస్వామి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు... ఇట్లు రామరాజు పల్లి గుత్తి రిపోర్టర్ కృష్ణ ఆచారి



## పంచాయతీలను స్థానిక సంస్థలుగా కాదు..

# స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించండి

**పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించండి**

**మున్సిపల్ చైర్మన్లను, నగర మేయర్లను ప్రత్యక్షంగా ప్రజలే ఎన్నుకోవాలి-**

**లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు**

**హైదరాబాద్ :** రాజ్యాంగ స్ఫూర్తిగా స్థానిక సంస్థలుగా కాకుండా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించి 73 మరియు 74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను, సిబ్బందిని వెంటనే బదిలీ చేయాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేసారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బహిరంగ లేఖను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు, క్యాబినెట్ మంత్రులకు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈ- మెయిల్ ద్వారా పంపిన వినతి పత్రంలో కోరారు. ఈ నెల చివరి నాటికి సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం పూర్తయి సంవత్సరం కావొస్తుందని అయినా ప్రభుత్వంలో చలనం లేదని ఇంచార్జుల పాలనకు స్వాతి పలికి



స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహీంచాలని ఆయన డిమాండు చేశారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఏం. ఎల్.ఏ రాజ్యం నడిచిందని ఇకనైనా 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను మరియు సబ్బందినిని పూర్తి స్థాయిలో వెంటనే బదిలీ చేయాలని తుమ్మనపల్లి డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచు లాగానే మున్సిపాలిటీలకు చైర్మన్ లను నగర పాలక కార్పొరేషన్లకు మేయర్లను ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకొనేలా చట్టాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్లులను పరిష్కరించి చెల్లించాలని, రాష్ట్ర బడ్జెట్లోనే స్థానిక ప్రభుత్వాలకు 50 శాతం నిధులు ఈ బడ్జెట్ లోనే కేటాయించాలని, రాష్ట్ర ఆర్థిక సంఘంను ఏర్పాటు చేయాలని, కేంద్ర ఆర్థిక సంఘం నేరుగా 1/3 వంతు నిధులు స్థానిక ప్రభుత్వాలకు కేటాయించాలని ముఖ్యమంత్రికి పంపిన లేఖలో పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవిందర్, శ్రీమతి గాజానని, కార్యదర్శులు మల్లాది కిషోర్,శ్రీనివాస వర్మ, పార్థసారధి, యూత్ ఫర్ బెట్టర్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు శివ రామ కృష్ణ, యువసత్తా రాష్ట్ర కన్వీనర్ వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం

# క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలు సేకరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**జోగులాంబ గద్వాల జనవరి 18** అయిజ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐజా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నా రు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్,అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు.రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ,లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా



డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఐజా మండలంలోని సర్వే నంబర్లు 913, 930, 518, వడ్డేపల్లి శివారులోని సాగు చేయని భూములను స్వయంగా పరిశీలించారు. కిష్టాపురం గ్రామం లోని పంచాయితి కార్యాలయాన్ని ఆకస్మిక తనికీ చేసి, కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించే సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు జ్యోతి, ప్రభాకర్, ఎంపీడీఓ వెంకటయ్య,జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, ఆర్.ఐ. లు , ఏఈఓలు, పంచాయతీ సెక్రెటరీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్ కోర్సులకు కొత్త ఫీజులు!

**కౌన్సెలింగ్ ప్రారంభం నాటికి ఫీజులు ఖరారు చేసేలా చర్యలు**

**హైదరాబాద్ :** రాష్ట్రం లో ఇంజనీరింగ్, ఫార్మసీ,మేనేజ్మెంట్, న్యాయవిద్య, ఉపాధ్యాయ విద్యతో ఇత ర వృత్తి కోర్సులకు ఈసారి కొత్త ఫీజులు అమలులోకి రానున్నాయి. రాష్ట్రంలో వృ త్తి విద్యా కోర్సులకు గత మూడేళ్ల క్రితం అమలు చేసిన ఫీజుల కాలపరిమితి 20 2425తో ముగిస్తుంది. ఈ నేపథ్యంలో 2025-26 నుంచి 2027-28 వరకు అమలు కానున్న వృత్తి విద్యా కోర్సుల ఫీ జులను ఈసారి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఖరారు చేయనున్నది. మూడేళ్ల కు ఒకసారి టిఎఎఫ్ఆర్సి ఫీజులను స మీక్షించి కొత్త ఫీజులను ఖరారు చే స్తుం ది. ఈ మేరకు 2022-23, 2023 -24, 2024-25 విద్యాసంవత్సరాలకు కమిటీ సిఫార్సుల మేరకు 2022 జులైలో ఫీజులను ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.కాగా, 2025-26 నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రావాల్సి ఉంది. కళాశాలల్లో మౌలిక వసతులు, అధ్యాపకుల వేతనాలతో కూడిన ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని టిఎఎఫ్ఆర్సి ఫీజులను ఖరారు చేస్తుంది. ఇప్పుడు టిఎఎఫ్ఆర్సి ఖరారు చేసే ఫీజు వచ్చే మూడేళ్లకు అమలవుతుంది. ద్రవ్యోల్బణం ఆధారంగా ఫీజుల పెంపు ఉండే అవకాశం ఉంది. ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులకు 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ప్రైవే ట్ యాజమాన్యాలు, అధికారులు అభిప్రాయపడుతు న్నారు. మూడేళ్ల క్రితంతో పోల్చితే వృత్తి విద్యా కళాశాలల నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ప్రతి కోర్సులో కొంత మేర పెంపు తప్పనిసరిగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు.

**కౌన్సెలింగ్ ప్రారంభం నాటికి ఫీజులు ఖరారు చేసేలా చర్యలు**

వృత్తి విద్యా కోర్సులకు జూన్ లేదా జూలైలో కౌన్సెలింగ్ చేపట్టే అవకాశం ఉన్నందున ఆ సమయానికే ఫీజులను ఖరారు




చేసేలా టిఎఎఫ్ఆర్సి చర్యలు చేపడుతోంది. రాష్ట్రంలో కొన్ని కాలేజీల్లో ఫీజు రూ. లక్షకుపైగా ఉండగా, మిగతా కాలేజీల్లో రూ. లక్షలోపు ఉంది. ఈసారి 15 శాతం మేర ఫీజులు పెంచాలని కాలేజీల యాజమాన్యాలు భావిస్తున్నట్లు తెలిసింది. అందుకు టిఎఎఫ్ఆర్సీ ఆమోదం తెలిపితే ఇంజనీరింగ్లో వార్షిక ఫీజు కనిష్ఠంగా రూ. 60 వేల నుంచి రూ. 1.70 లక్షలకుపైగా ఉండే అవకాశం ఉన్నది. అంటే ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేయడానికి రూ. 3 లక్షల నుంచి రూ. 8 లక్షలు ఖర్చయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సుల్లో ఫీజుల ఖరారుకు గత మూడేళ్లలో కాలేజీల నిర్వహణ వ్యయం తోపాటు మౌలిక సదుపాయాల విస్తరణ, విద్యాప్రమాణాల మెరుగుదలకు చేసిన ఖర్చు వివరాలను యాజమాన్యాలు టిఎఎఫ్ఆర్సీకి ఇవ్వాలి. యాజమాన్యాలు సమర్పించిన కాలేజీల ఆదాయ వ్యయాల ఆధారంగా టిఎఎఫ్ఆర్సీ ఫీజులు ఖరారు చేస్తుంది. రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, న్యాయవిద్య, ఉపాధ్యాయ విద్య తదితర వృత్తి విద్యా కోర్సులకు వచ్చే మూడేళ్లపాటు అమలు చేయాల్సిన ఫీజుల ఖరారుకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టిఎఎఫ్ఆర్సి) షెడ్యూల్ విడుదల చేసింది. కళాశాలల యాజమాన్యాలు సమర్పించిన కళాశాలల ఆదాయ వ్యయాలను పరిశీలించి టిఎఎఫ్ఆర్సీ ఫీజులను ఖరారు చేయనున్నది.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా దుప్పట్లో పంపిణి





**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఈరోజు రౌతులపూడి మండలం, రౌతులపూడి గ్రామంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

## అన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఈరోజు శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పా ల్గొన్న నాయకులు కార్యకర్తలు

## ఇబ్రహీంపట్నం మార్కెట్
## మాజీ వైస్ చైర్మన్ ఆత్మహత్యాయత్నం

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్థలో కూల్చివేతలను ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దండేటికారి రవి సోదరులు అడ్డుకున్నారు. పెట్రోల్ పోసుకొని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సోదరులు ఆత్మహత్యాయత్నం చేసారు. హై కోర్ట్ స్టే ఉన్న ఎలా తమ నిర్మాణాలు కూల్చివేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రోత్భలంతోనే తమ నిర్మాణాలను కూల్చివేస్తున్నరని ఆరోపించారు. లీగల్ గా డాక్యుమెంట్స్ ఉన్నవి. హైకోర్ట్ అనుమతులతోనే నిర్మాణాలను చేపట్టం. మేము ఎక్కడ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టలేదు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వగానే అన్ని ఆధారాలు చూపించాం. కావాలనే రాజకీయ దురుద్దేశంతోనే కూల్చివేతలు చేస్తున్నారన్నారు.

## ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశా

**తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారు**

**ఎన్టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి**

**హైదరాబాద్ :** లక్షలాది మంది ముందే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనని పెళ్లి చేసుకొని భార్యగా ఇంటికి తీసుకొచ్చారని ఆయన సతీమణి లక్ష్మీ పార్వతి తెలిపారు. 29 ఏళ్లుగా దుర్మార్గులు తనని వేధిస్తున్నారని, ఇప్పటికీ తన జీవితాన్ని నాశనం చేయడానికి కొందరు దుర్మార్గులు ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ ఆనందం కోసం, ఆరోగ్యం కోసం సేవ చేశానని, చివరికి కొందరి కుతంత్రాల వల్ల ఆయన తనని వదిలేసి వెళ్ళిపోయారన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ 29 వర్ధంతి సందర్భంగా ఎన్టిఆర్ ఘాట్ వద్ద లక్ష్మీ పార్వతి నివాళుల్పరించారు. అనంతరం ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్టిఆర్ దూరం కావడంతో 29 ఏళ్లుగా మనోవేదనపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి వారు సోషల్ మీడియాలో తన ఫోన్ నంబర్ పెట్టడంతో రోజుకు 1000 మంది ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అనుకున్నా అనుకోకున్న మీ అత్తాగారినేనని, ఇలాంటి అవమానం జరుగుతుంటే బాబు చూస్తూ ఉంటారా? అని ప్రశ్నించారు. తన దగ్గర డబ్బులు ఉన్నాలేకున్న ఎవరినీ చేయిచాచి అడగలేదని, ఎన్టిఆర్ గౌరవం కాపాడేలా బ్రతుకుతున్నానని, తన మీద కక్ష ఎందుకు అని అడిగారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమార్తె మృతి

**విజయనగరం :** విజయనగరం జిల్లా గజపతినగరం మండలం మదుపాడ సమీపంలో ఆగి ఉన్న లోడ్ లారీని బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి , కుమార్తె స్పాట్ లో మరణించారు. మరో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు.. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణీకులు ఉన్నారు. వారంతా ఫ్రీ మెడికల్ క్యాంప్ కోసం వెళు తున్నట్లు సమాచారం.ఒడిశాలోని మల్కన్ గిరి నుంచి విశాఖ తరగవలస వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.. ప్రమాదం గురించి సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి 5 అంబులెన్స్ చేరుకున్నాయి. బస్సులో చిక్కుకున్నవారిని బయటకు తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.. బస్సులో ఉన్నవాళ్లు అంతా ఒరిస్సా రాష్ట్రంలో మల్కాజిగిరి వాసులుగా పోలీసులు గుర్తించారు.

## విద్యుత్ షాక్ తో ఇద్దరు మృతి

**హైదరాబాద్ :** హైదరాబాద్ హబ్సిగూడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఓ భవనానికి ఉన్న హోర్డింగ్ను దింపే క్రమంలో విద్యుదాఘాతంతో మంటల్లో కాలి ఇద్దరు మృతి చెందారు. సైంటిస్ట్ కాలనీలో శుభ నందిని చిట్ఫండ్ సంస్థను ఓ భవనంలో నిర్వహించేవారు. ఇటీవలే సంస్థను మూసి వేసి, భవనాన్ని ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే భవనానికి ఉన్న హోర్డింగ్ తొలగించాలని శుభనందిని చిట్ఫండ్ ప్రతినిధులకు యాజమాని తెలిపారు.

## బిజినెస్

# అతి తక్కువ ధరలోనే అదిరిపోయే 5 జీ ఫోన్లు..

### ప్రముఖ బ్రాండ్ల నుంచి విడుదల



లేటెస్ట్ టెక్నాలజీతో వస్తున్న 5జీ ఫోన్లకు మార్కెట్ లో డిమాండ్ ఎక్కువగా ఉంది. వీటి ధరలు ఎక్కువగా ఉంటుందని ఉద్దేశంలో కొందరు 4జీ ఫోన్లను కొనుగోలు చేస్తున్నాయి. అయితే కేవలం రూ.15 వేల ధరలోనే ప్రముఖ బ్రాండ్లకు చెందిన 5జీ ఫోన్లు అందుబాటులో ఉన్నాయి. వాటి ధరలు, ఇతర ప్రత్యేకతలను తెలుసుకుందాం.

**సామ్సంగ్ గెలాక్సీ ఎం35**

సామ్సంగ్ గెలాక్సీ ఎం35ను తక్కువ బడ్జెట్ బెస్ట్ ఫోన్ అని చెప్పవచ్చు. మన దేశంలో ఈ బ్రాండ్ కు ఎంతో ఆదరణ ఉంది. దీనిలో 6.6 అంగుళాల డిస్ ప్లే, ఓఐఎస్ తో కూడిన 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 8 ఎంపీ అల్ట్రా వైడ్ షూటర్, 2 ఎంపీ మాక్రో కెమెరా, 13 ఎంపీ సెల్ఫీ కెమెరా ఏర్పాటు చేశారు. 6 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజీ, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. 25 డబ్ల్యూ ఫాస్ట్ చార్జర్ ను ఉపయోగించి బ్యాటరీని చార్జింగ్ చేసుకోవచ్చు. అయితే చార్జర్ ను విడిగా కొనుగోలు చేసుకోవాలి. ఈ ఫోన్ రూ.14,999కు అందుబాటులో ఉంది.

**మోటోరోలా జీ64**

మోటోరోలా జీ64 ఫోన్ లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అధిక బ్యాటరీ సామర్థ్యం, మెరుగైన కెమెరాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోన్ లో 6.5 అంగుళాల డిస్ ప్లే, మీడియా టెక్ డైమెన్సిటీ 7025 చిప్, 8 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. 33 డబ్ల్యూ ఫాస్ చార్జర్ ను ఉపయోగించి బ్యాటరీని చాలా వేగంగా చార్జింగ్ చేయవచ్చు. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 2 ఎంపీ డెప్త్ సెన్సార్, 16 ఎంపీ ఫ్రంట్ కెమెరాలతో ఫొటోలు, వీడియోలు చక్కగా తీసుకోవచ్చు. ఇన్ని ప్రత్యేకతలు కలిగిన మోటోరోలా జీ64 ఫోన్ రూ.13,999కు అందుబాటులో ఉంది. రియల్ మీ పీ1 స్మార్ట్ ఫోన్ లోని 6.67 అంగుళాల డిస్ ప్లే ద్వారా విజువల్స్ చాలా స్పష్టంగా చూడవచ్చు. 5000 ఎంఏహెచ్ బ్యాటరీ దాదాపు ఒకటిన్నర రోజులు చార్జింగ్ ఇస్తుంది. 45 డబ్ల్యూ సూపర్ వూక్ చార్జర్ ను ఉపయోగించి అరగంటలో 50 శాతం బ్యాటరీని చార్జింగ్ చేసుకోవచ్చు. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 2 ఎంపీ డెప్త్ సెన్సార్, ముందు 16 ఎంపీ కెమెరా, మీడియా టెక్ డైమెన్సిటీ 7050 ఎస్వోసీ, 8 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజీ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ ఫోన్ రూ.14,999కు అందుబాటులో ఉంది.

# పాత ఆదాయం పన్ను చట్టానికి ఇక చెల్లు చీటేనా

ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.

**ఆరు నెలల్లో పాత చట్టాన్ని సమీక్షిస్తామన్న నిర్మలమ్మ**

2024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.

**31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు**

బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బడ్జెట్




సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.

**పాత చట్టం సమీక్షకు సీబీడీటీ ఆధ్వర్యంలో కమిటీ**

పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఆకట్టుకున్న ఒలెక్ట్రా కొత్త బస్సులు

ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ (ఓ.జి.ఎల్) భారత దేశంలోనే అత్యంత ప్రముఖమైన ఎలెక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ. అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక సాంకేతికతని జోడిస్తూ, పర్యావరణ సహిత ఆవిష్కరణలతో విద్యుత్ రవాణ (ఎలెక్ట్రిక్ మొబిలిటీ) రంగంలో తనదైన ముద్ర వేస్తూ దేశ ఉపరితల రవాణా రంగాన్ని విద్యుత్ తేజంతో ముందుకు నడిపిస్తున్నది.



దశాబ్ద కాలం తర్వాత భారత దేశ రాజధాని న్యూఢిల్లి లో జరుగుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన భారత్ మొబిలిటీ ఎక్స్పో 2025 లో ఒలెక్ట్రా నూతన ఆవిష్కరణలను ప్రదర్శించింది. ఈ కార్యక్రమం కంపెనీ తన బ్రాండ్ విలువని పెంచుకోవడంతో పాటు, కంపెనీ ఉత్పత్తులని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడం, ఇండస్ట్రీ లీడర్స్ తో నెట్వర్కింగ్, కీలక భాగస్వామ్యాలని పెంపొందించేందుకు దోహదపడుతుంది.

ఈ మొబిలిటీ ఎక్స్‌పో కార్యక్రమంలో ఒలెక్ట్రా నవీన ఆవిష్కరణలైన బ్లేడ్ బ్యాటరీ చాసిస్, బ్లేడ్ బ్యాటరీ ప్లాట్ ఫాం (12 మీటర్లు), సరికొత్త శైలిలో తయారు చేసిన సిటీ బస్ (9 మీ.), కోచ్ బస్ (12 మీ) లను ప్రదర్శించింది. అత్యంత ఆధునిక ఆవిష్కరణలైన ఈ ఉత్పత్తుల ప్రదర్శన, దేశంలో పర్యావరణ అనుకూల ప్రజా రవాణాని పెంపొందించేందుకు తోడ్పడుతుంది.

**బ్లేడ్ బ్యాటరీ టెక్నోలాజీ**

ఎలెక్ట్రిక్ వాహనరంగ అభివృద్ధికై ఒలెక్ట్రా చేసిన ఆవిష్కరణల్లో బ్లేడ్ బ్యాటరీ అతి ముఖ్యమైనది. ఎందుకంటే, ఈ బ్యాటరీలు మంచి పనితీరు, సమర్థత, నాణ్యత, భద్రతా ప్రమాణాలని కలిగి ఉంటాయి. వీటిని ధ్రువీకరించేందుకు నిర్వహించే నెయిల్ టెస్ట్, ఫ్యూరెన్స్ టెస్ట్ లాంటి క్లిష్టమైన పరీక్షలను తట్టుకొని నిపుణుల మన్ననలు పొందాయి. ఈ ఆధునిక బ్యాటరీలను బి.వై.డి అభివృద్ధి చేయడం జరిగింది. బ్లేడ్ బ్యాటరీ 30% ఎక్కువ శక్తి నిల్వను అందిస్తూ, ఈ బస్సులను ఒకసారి ఛార్జర్‌తో 500 కిలోమీటర్లు ప్రయాణించగలిగేలా చేస్తుంది. ఈ బ్యాటరీ చిన్న పరిమాణం, స్వల్ప బరువుని కలిగి ఉండటం వలన వాహనం లో అధిక స్థలం మిగిలి సౌలభ్యంగా ఉంటుంది. ఈ బ్యాటరీని లైఫ్ టైంలో 5000 పైగా సార్లు చార్జింగ్ చేసుకోవచ్చు. అందుకే, ఇది విద్యుత్ వాహనాల కోసం మన్నికైన మరియు నాణ్యమైన ఉత్పత్తి.

బ్లేడ్ బ్యాటరీ ప్లాట్‌ఫామ్ ప్రారంభ కార్యక్రమంలో ఓలెక్ట్రా చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ప్రదీప్ ప్రసంగిస్తూ, " మేము కూడా అందరి లాగే చిన్నగా ప్రయాణం మొదలు పెట్టాము. కానీ, మా ఆలోచనలు, కలలు మాత్రం పెద్దవి గా ఉండేవి. 6 ఎలెక్ట్రిక్ బస్సుల తయారీ ఆర్డర్ నుండి మైలురాయి వంటి, 5,150 బస్సుల తయారీ ఆర్డర్ వరకు ఎదిగాము అంటే అతిశయోక్తి కాదు. అది మా పట్టుదల, విజన్ %ం% హరిత ప్రయాణం పట్ల మా నిబద్ధతని తెలుపుతుంది. కర్బన ఉద్గారాలతో కూడిన రవాణా వ్యవస్థ ని సమూలంగా మార్చి పర్యావరణ సహిత, సుస్థిరాభివృద్ధి తో కూడిన పరిశ్రమ ని నెలకొల్పాలనే ఆలోచన మమ్మల్ని ఇంత దూరం నడిపించేందుకు ప్రేరణగా నిలిచింది. ఈ పరిశ్రమ లో, సవాళ్లు చాలానే ఉన్నాయి, కానీ ఓలెక్ట్రాలో సంకల్పం, సృజనాత్మకత, సహకారంతో వీటన్నింటిని ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం.

## స్పోర్ట్స్

# ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే..

# ఫాస్ట్ బౌలర్ బుమ్రా దూరం.. షమీకి ఛాన్స్!

వచ్చే నెల ఇంగ్లాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కు భారత జట్టును శనివారం బీసీసీఐ ప్రకటించింది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే వన్డే సిరీస్‌లో సెలక్షన్ కమిటీ కేఎల్ రాహుల్‌కు జట్టులో చోటు కల్పించింది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత టీ20ల్లోకి ఎంట్రీ ఇవ్వనున్న ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి వన్డే జట్టులోనూ అవకాశం ఇచ్చింది. జనవరి 22 నుంచి భారత్-ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ జరుగనున్నది. సూర్యకుమార్ యాదవ్ టీమిండియాను నడిపించనున్నాడు.

బుమ్రా ఆడేది కష్టమే..?

ఇక వన్డే సిరీస్‌కు రోహిత్ శర్మ నాయకత్వం వహిస్తాడు. వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచులకు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. అయితే, ఇప్పటి వరకు మూడు వన్డేలో ఆడడం విషయంలోనూ స్పష్టత లేదు. జట్టును ప్రకటించే సమయంలో సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ సైతం చాంపియన్స్ ట్రోఫీ వరకు జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌గా ఉంటాడని ఆశిస్తున్నామన్నారు. బుమ్రా ఫిట్‌గా లేకపోతే.. అతని స్థానంలో హర్షిత్ రాణా అందుబాటులో ఉంటాడు. ఇక హైదరబాదీ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు 15 మంది సభ్యుల జట్టులో చోటు దక్కలేదు. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు సైతం ఎంపిక చేయని విషయం తెలిసిందే. ఇక ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు తొలిసారిగా వన్డే జట్టులో అవకాశం లభించింది.



వైస్ కెప్టెన్‌గా శుభ్‌మాన్ గిల్..

ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో రోహిత్ కెప్టెన్‌గా, శుభ్‌మాన్ గిల్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లాండ్‌తో వన్డేల్లో హిట్‌మ్యాన్‌తో కలిసి వన్డేల్లో విరాట్ సైతం ఆడనున్నాడు. ఇద్దరు దాదాపు ఆరు నెలల విరామం తర్వాత ఇద్దరూ ఈ ఫార్మాట్‌లో ఆడనుండడం గమనార్హం. గతంలో భారత జట్టు శ్రీలంకతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడింది. ఈ సిరీస్‌లో ఆతిథ్య జట్టు టీమ్ ఇండియాను 2-0తో ఓడించిన విషయం తెలిసిందే. శ్రీలంకతో సిరీస్‌కు రోహిత్, కోహ్లీకి విశ్రాంతి ఇచ్చారు.

**నలుగురు స్పిన్నర్లకు చోటు**

ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో నలుగురు స్పిన్నర్లకు సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లను ఎంపిక చేసింది. టీ20 సిరీస్ కోసం టీమ్ ఇండియా వైస్ కెప్టెన్‌గా అక్షర్‌ను నియమించిన విషయం తెలిసిందే. కుల్దీప్ యాదవ్ దాదాపు నాలుగు నెలల తర్వాత మళ్లీ టీమిండియాతో చేరాడు. గత ఏడాది అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో గాయపడ్డ విషయం తెలిసిందే. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో పునరాగమనం చేసేందుకు రెడీ అయ్యాడు.

**ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఇలా..**

ఇంగ్లాండ్‌తో స్వదేశంలో భారత జట్టు మూడు వన్డేలు ఆడుతుంది. అంతకు ముందు ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌లో తలపడుతుంది. తొలి వన్డే ఫిబ్రవరి 6న నాగ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక రెండో వన్డే ఫిబ్రవరి 9న ఆదివారం కటక్‌లో ఉంటుంది. ఇంక మూడో వన్డే ఫిబ్రవరి 12న బుధవారం అహ్మదాబాద్ వేదిక జరుగుతుంది. రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మాన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా.

# ఆస్ట్రేలియాలో హీరో.. ఛాంపియన్స్ ట్రోఫీకి విలన్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఇందులో చాలామంది ఆటగాళ్లకు చోటు దక్కలేదు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో రాణించిన తెలుగబ్బాయ్ నితీష్ రెడ్డికి అవకాశం దక్కలేదు. పెర్త్ టెస్ట్‌లో అరంగేట్రం చేసిన నితీష్ రెడ్డి.. మొత్తం 5 మ్యాచ్‌ల్లో 9 ఇన్నింగ్స్‌లు ఆడి 298 పరుగులు చేశాడు. ఇందులో తొలి సెంచరీ (114) కూడా ఉంది. ఇటు ఐపీఎల్, అటు భారత జట్టు తరపున టీ20, టెస్ట్‌ల్లోనూ ఆకట్టుకుంటున్నాడు. ఈ క్రమంలోనే ఛాంపియన్స్ ట్రోఫీలో అవకాశం వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, ఈ తెలుగబ్బాయ్‌కి నిరాశే ఎదురైంది. నితీష్‌తోపాటు సంజూ శాంసన్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించారు.

ఇక భారత జట్టు స్క్వాడ్ గురించి మాట్లాడితే, శుభ్‌మన్ గిల్ రోహిత్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు ఇక జట్టులో బ్యాకప్ ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్ వ్యవహరించనున్నాడు. విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ జట్టు మిడిల్ ఆర్డర్‌లో ఆడనున్నాడు. రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు బ్యాకప్‌గా ఉంటాడు. అలాగే, వికెట్ కీపింగ్ చేయనున్నాడు. అత్యంత ప్రీమియం వైట్-బాల్ ప్లేయర్లలో, హార్దిక్ పాండ్యా పేస్-బౌలింగ్ ఆల్-రౌండర్‌గా, రవీంద్ర జడేజా స్పిన్-బౌలింగ్ ఆల్-రౌండర్‌గా ఉండనున్నారు. జడేజాకు బ్యాకప్‌గా అక్షర్ పటేల్ వ్యవహరించనున్నాడు. నాణ్యమైన ఆఫ్ స్పిన్ బౌలింగ్ చేయడంతోపాటు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగల వాషింగ్టన్ సుందర్ కూడా జట్టులోకి



వచ్చాడు. దుబాయ్‌లోని ట్రాక్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉంటాయి. కాబట్టి, పిచ్ స్లో బౌలర్‌లకు సహాయం చేస్తే భారతదేశం వాషింగ్టన్ సుందర్‌ను కూడా ఆడగలడు.

# బీసీసీఐ ఆంక్షలతో ఆటగాళ్ల విముఖత..! రోహిత్ శర్మ వ్యాఖ్యలు వైరల్



భారత క్రికెట్ నియంత్రణ మండలి శనివారం చాంపియన్స్ ట్రోఫీ కి, ఇంగ్లాండ్ తో జరిగే వన్డే సిరీస్‌కు భారత జట్టును ప్రకటించింది. కెప్టెన్ రోహిత్ శర్మ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ విలేకరుల సమావేశంలో జట్టును ప్రకటించారు. అంతకు ముందు రోహిత్, అగార్కర్ మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. దాంతో మీడియా సమావేశం ఆలస్యమైంది. విదేశీ పర్యటన సమయంలో ఆటగాళ్లతో ఫ్యామిలీ గడిపే సమయాన్ని బోర్డు పరిమితం చేసిన క్రమంలో దానిపై అగార్కర్‌తో రోహిత్ మాట్లాడడం కనిపించింది. రోహిత్ వ్యాఖ్యలు వీడియోలో సైతం రికార్డయ్యాయి. కార్యదర్శితో మాట్లాడాల్సి ఉంటుందని.. ఫ్యామిలీ పాలసీపై చర్చించాల్సి ఉంటుందని అగార్కర్‌తో రోహిత్ చెప్పడం వినిపించింది. ఆ తర్వాత అగార్కర్ విలేకరుల సమావేశాన్ని మొదలుపెట్టు చాంపియన్స్ ట్రోఫీ, ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించారు.

**డ్రెస్సింగ్‌లో రూమ్ వాతావరణం..**

ప్రస్తుతం టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం ఏమాత్రం బాగా లేదని రోహిత్ మాటలను బట్టి తెలుస్తుంది. ఇటీవల ఆస్ట్రేలియాలో ఘోర పరాజయం తర్వాత.. విదేశీ పర్యటనల్లో ఆటగాళ్లు 45 రోజుల కంటే ఎక్కువగా ఉండే పర్యటనల్లో రెండు వారాల పాటు ప్లేయర్ల కుటుంబసభ్యులకు అనుమతి ఉంటుంది. ప్లేయర్లతో పాటు విజిటర్స్‌కు బీసీసీఐ వసతి ఏర్పాటు చేస్తుంది. మిగతావి సదరు ప్లేయర్ చూసుకోవాల్సి ఉంటుంది. అదీ కూడా పర్యటన మొత్తమ్మీద ఒక్కసారికే అనుమతి ఉంటుంది. సాధారణంగా ఆటగాళ్లు తమ భార్యలను, ఇతర కుటుంబ సభ్యులను పర్యటన సమయంలో తమ వెంట తీసుకువెళుతారు. కానీ, వరుస ఓటముల నేపథ్యంలో బీసీసీఐ కఠిన నిబంధనలు అమలులోకి తీసుకువచ్చింది. బీసీసీఐ కొత్తగా పది పాయింట్ల విధానాన్ని తీసుకువచ్చింది. ప్రతి క్రికెటర్ దేశవాళీ క్రికెట్ ఆడడం తప్పనిసరి చేసింది. విదేశీ పర్యటన సమయంలో వ్యక్తిగత సిబ్బందిని నిషేధించింది. ఇక పర్యటన సమయంలో వ్యక్తిగత ప్రకటనలను షూట్ చేసేందుకు అనుమతి ఉండదు. బీసీసీఐ ఇలా తీసుకువచ్చిన పది పాయింట్ల విధానాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందే. లేకపోతే బీసీసీఐ సదరు ఆటగాడిపై చర్యలు తీసుకోనున్నది. అలాగే, ఇకపై ఆటగాళ్లు ప్రత్యేకంగా ప్రయాణం చేసేందుకు అనుమతి ఉండదు. క్రికెటర్లంతా తప్పనిసరిగా ఒకేసారి ప్రయాణించాల్సిందే. ఒక వేళ సిరీస్ ముందస్తుగా ముగిసినా విడిగా ప్రయాణించేందుకు అనుమతి ఉండదు. జాతీయ క్రికెట్ జట్టులో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడానికి ఈ విధానాన్ని బీసీసీఐ అమలు చేసేందుకు నిర్ణయించింది.

# ఆ హీరో ఎప్పటికీ నాకు ప్రత్యేకమే..

### ఊహించని పేరు చెప్పిన త్రిష



చెన్నై చంద్రం త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు తెలుగులో హీరోయిన్ గా రాణించింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరసన త్రిష. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అక్కడ కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. కమర్షియల్ సినిమాలే కాదు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి ఆకట్టుకుంది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా అంది త్రిష. తమిళ్ లో త్రిష వరుసగా సినిమాలను లైనప్ చేసింది. ఇప్పటికే అజిత్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి విశ్వంభర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటించింది. త్రిష వరుసగా 22 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా త్రిష ఓ స్టార్ హీరో పై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ హీరో నాకు ఎప్పుడూ ప్రత్యేకమే అని త్రిష చెప్పుకొచ్చారు.

త్రిష తన కెరీర్ లో ఎంతో మంది హీరోలతో కలిసి పని చేసింది. అలాగే ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. తాజాగా త్రిష ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. తనకు దళపతి విజయ్ అంటే ప్రత్యేక అభిమానం ఉంది అని తెలిపింది. ఆయన ఎప్పటికీ తనకు ప్రత్యేకమే అని చెప్పుకొచ్చింది త్రిష . అలాగే విజయ్ చాలా లవ్వబుల్ పర్సన్, అతనితో పని చేయడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అంటూ దళపతిని ఆకాశానికెత్తేసింది త్రిష. ఈ ఇద్దరూ కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. ఇటీవలే లియో సినిమాలోనూ నటించారు. అలాగే విజయ్ నటించిన గోట్ సినిమాలో త్రిష స్పెషల్ సాంగ్ చేశారు.



# ఓటీటీలోకి 'విడుదల పార్ట్ 2'

తమిళ కథానాయకుడు విజయ్ సేతుపతి మంజు వారియర్ జంటగా నటించిన తాజా చిత్రం విడుదల పార్ట్ 2 ఈ సినిమాకు వెట్రి మారన్ దర్శకత్వం వహించగా.. కమెడియన్ సూరి కీలక పాత్రలో నటించాడు. 'విడుదల' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఫస్ట్ పార్ట్ హిట్టు అవ్వడంతో భారీ అంచనాలతో పోయిన ప్రేక్షకులకు ఈ చిత్రం నిరాశ పరిచింది. అయితే రిలీజై నెల కూడా కాకుండానే ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 19 నుంచి తెలుగుతో పాటు తమిళం భాషల్లో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కానిస్టేబుల్ కుమరేశన్ (సూరి) ఇచ్చిన క్లూతో ప్రజదళం నాయకుడు పెరుమాళ్ అలియాస్ మాస్టార్ (విజయ్ సేతుపతి)ని పోలీసులు అరెస్ట్ చేస్తారు. దీంతో పార్ట్ 1 కథం ముగుస్తుంది. అయితే అక్కడినుంచే పార్ట్ 2 ప్రారంభం అవుతుంది. స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పుకునే పెరుమాళ్ జమీందారి వ్యవస్థకు ఎందుకు అడ్డం తిరిగాడు. ఈ క్రమంలోనే అతడు నాయకుడిగా ఎలా మారాడు. అతడి జీవితంలోకి మహాలక్ష్మి (మంజు వారియర్) ఎలా వచ్చింది. తనను పట్టించిన కానిస్టేబుల్ కుమరేశన్ చివరకు ఏం చేశాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.


# అందాలతో హీటెక్కిస్తున్న ఆషిక రంగనాథ్



ఆషికా రంగనాథ్ ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా కన్నడ చిత్రాలలో కనిపిస్తుంది. కన్నడ చిత్రం క్రేజీ బాయ్ ఆమె తొలిసారిగా నటించింది. ఆషిక ఉత్తమ నటిగా అవార్డును అందుకుంది - రాంబో 2, రేమో, మధగజ చిత్రాలకు నామినేట్ అవ్వగా.. మధగజకి అవార్డు గెలుచుకుంది. సోషల్ మీడియా యాక్టీవ్ గా ఎప్పుడు అభిమానులకు దగ్గరగా ఉంటుంది ఈ బ్యూటీ. ఇలా కొన్ని ఫోటోలను షేర్ చెయ్యగా.. అవి కాస్త వైరల్ గా మారాయి 5 ఆగస్టు 1996న కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగుళూరుకి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుమకూరులో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది ఆషికా రంగనాథ్.రంగనాథ్ మరియు సుధా రంగనాథ్ ఈమె తల్లిదండులు. ఈ వయ్యారి అనూషా రంగనాథ్ అక్క కూడా ఉంది. ఈమె కూడా నటిగా పని చేస్తుంది. తుమకూరులోని బిషప్ సార్గెంట్ స్కూల్‌లో చదువుకుంది మరియు జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ-ఇన్ కోసం బెంగళూరుకు వెళ్లింది. అక్కడ ఆమె క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీ కోసం ఆడిషన్ చేసింది, మిస్ ఫ్రెష్ ఫేస్ 2014 రన్నరప్‌గా నిలిచింది. ఫ్రీస్టైల్, బెల్లీ మరియు వెస్ట్రన్‌తో సహా వివిధ డ్యాన్స్ స్టైల్స్ కూడా శిక్షణ పొందింది ఈ ముద్దుగుమ్మ. దర్శకుడు మహేష్ బాబు క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో ఆమెను చూసి క్రేజీ బాయ్ మూవీలో కథానాయకిగా అవకాశం ఇచ్చారు. కథానాయకిగా ఉత్తమ డెబ్యూ యాక్ట్రెస్ అవార్డుకు ఎంపికైంది. తర్వాత కొన్ని చిత్రాల్లో నటించింది. 2023లో అమిగోస్ చిత్రంలో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం అయింది. గత ఏడాది నా సామీ రంగ చిత్రంలో కనిపించింది. ఈ రెండు సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన.. తన అందంతో తెలుగు కుర్రాళ్ల మనసు దోచేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం తెలుగు విశ్వంభరలో నటించింది.

# అందాలతో అరాచకమే..

దర్శకుడు అనిల్ రావిపూడి తొలి చిత్రం 'పటాస్'. ఇందులో కళ్యాణ్ రామ్ హీరోగా నటించాడు. ఈ చిత్రం అటు డైరెక్టర్, ఇటు హీరోకు బ్లాక్‌బస్టర్ అందించడమే కాదు.. ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. 2015లో విడుదలైన ఈ చిత్రం మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కగా.. ఇందులో కళ్యాణ్ రామ్ ఓ కరప్ట్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మూగ, చెవిటి అమ్మాయి పాత్ర.. హీరోను అన్న అని పిలుస్తుంది. అలాగే మూవీలో అదే అత్యంత కీలకమైన రోల్. ఆ పాత్రలో నటించిన అమ్మాయి మరెవరో కాదు.. హైదరాబాద్ నటి ప్రాచి థాకేర్. సినిమాలో కనిపించింది కాసేపే అయినప్పటికీ.. తన నటనకుగానూ మంచి మార్కులు దక్కించుకుంది. మరి ఇప్పుడీమె ఏం చేస్తోంది.? ఎలా ఉందో తెలుసుకుందామా..



హైదరాబాద్‌కు చెందిన ఈ బ్యూటీ.. తెలుగుతో పాటు గుజరాతీ చిత్రాల్లోనూ నటించింది. 'సావ్‌ధాన్ ఇండియా' క్రైమ్ సిరీస్‌లో చిన్న క్యారెక్టర్లు చేసిన ప్రాచి.. పటాస్ మూవీ ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'లవ్ యూ టూ', 'రాడో', 'అజయ్ గాడు', 'రాజుగారి కోడిపులావు', 'పెర్ఫ్యూమ్' వంటి చిత్రాలు చేసింది. అలాగే 'కెప్టెన్ బహదూర్', 'బ్యాడ్ ట్రిప్', 'తారి మారి ములకాతో', 'లవ్ సెక్స్ అండ్ డెత్' వెబ్ సిరీస్‌లలో నటించింది. ఇక సిల్వర్ స్క్రీన్‌పై పద్ధతిగా కనిపించే ఈ భామ.. సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. ఎప్పుడూ లేటెస్ట్ ఫోటోషూట్స్‌తో కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తోంది. మరి లేట్ ఎందుకు ఆమె ఇన్‌స్టా ఫోటోలపై ఓ లుక్కేయండి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com